VISALAANDHRA Phone No 75301 ఉదయం ★★★ Regd No H/VJ/47

విశాలాంధ్ర

పంపుటి 24 సంచిక 188 | విజయవాడ 15—10—74 మంగళవారం | 4 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు 7-50	రు 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

కంచి కామకోటి పీఠం వారి ఆశీస్సులతో తిరుపతి వేంకటేశ్వర స్వామి వారి ప్రసాదం
సబ్బు పరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ-2

అదనపు ఎరువులకై కేంద్రానికి విజ్ఞప్తి

శ్రీ చొక్కారావు వెల్లడి

హైద్రాబాదు అక్టోబరు 14

రెండవ పంట కాలంలో అదనంగా మరో ఆరు లక్షల ఎకరాలను సాగుకు తేవటానికి రాష్ట్రానికి కేటాయించిన 1 60 లక్షలటన్నుల ఎరువులుకాక అదనంగా 28,000 టన్నులు కేటాయించాలని రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని ఇందులో 18000 టన్నుల నత్రజని యివ్వటానికి కేంద్రం అంగీకరించిందని వ్యవసాయం, రవాణాశాఖమంత్రి శ్రీ కె చొక్కారావు నేడు యిక్కడ పత్రికలవారికి చెప్పారు

ఎరువుల పంపిణీని పకడ్బందీ చేస్తామని రాబీ సీజన్‌లో రైతులందరికీ కార్డులపై ఎరువుల సప్లయి వచ్చేటి విధంగా చూడాలని జిల్లా కలెక్టర్లకు విస్పష్టమైన ఆదేశాలు యివ్వబడ్డాయని మంత్రి అన్నారు

రాబీసీజన్‌లో అధికోత్పత్తికి సంబంధించి నిర్దిష్టమైన ప్రతిపాదనలు రూపొందించే నిమిత్తం త్వరలోనే నిపుణుల కమిటీ సమావేశం జరుగుతుందని మంత్రి అన్నారు

అదనపు ఉత్పత్తి కార్యక్రమాన్ని జయప్రదం చేయటానికి రైతులకు వివిధ వనరుల నుండి అప్పులు లభించేవిధంగా చూడాలని జిల్లా కలెక్టర్లకు విజ్ఞప్తి చేయటం జరిగింది

రీసెకోరు గాయిందు నిమిత్తం కేంద్రాన్నిడు 12 కోట్లు అడిగామని మంత్రి చెప్పారు నూటికి నూరు పాళ్ళు ఉత్పత్తి జరగటానికి అవసరమైన విద్యుత్‌ను వాడుకోవటానికి రైతుకు ఈ సీజన్‌లో అవకాశం యివ్వబడుతుందనీ నీరు తోడటానికి అవసరమైతే డీజల్ ఆయిల్‌కూడా సప్లయి చేసే ఏర్పాట్లను ప్రభుత్వం చూస్తుందని మంత్రి అన్నారు

సామర్లకోటలో కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు

పెద్దాపురం అక్టోబరు 14

సామర్లకోట కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఎన్నికలు గత నెల 26 న జరిగాయి

ఇందులోగల ఏడు డైరెక్టర్ల స్థానాలలో 5 స్థానాలకు కమ్యూనిస్టుపార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిచారు

వీరు శ్రీయుతులు పై నిగంగరాజు ఇలుసు రామారావు గడ్డి గోవిందరావు గోలి సత్తిరాజు, ఏలూరి రామారావు గెలిచిన ఇరువురు ప్రత్యర్థులు శ్రీయుతులు వి మార్యారావు గోలి కనకయ్య (వి. వి.)

కేరళ శాసనసభలో తీవ్ర గందరగోళం

తిరువనంతపురం, అక్టోబరు 14

కేరళ శాసనసభలో నేడు ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే సత్యంలపై పోలీసులు అణచివేత చర్యలుతీసుకుంటున్నారని ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలకు హోం మంత్రి శ్రీ కరుణాకరన్ సమాధాన మివ్వటం గా ప్రతిపక్ష సభ్యులు అధికారపక్ష సభ్యులపై చెప్పులు విసిరారు

చప్పట్లు దిల్లలను మోగించడంవంటి ప్రతిపక్ష సభ్యుల అటంకాలమధ్య ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ తనసమాధానాన్ని ముగించిన అనంతరం ప్రతిపక్షాల ఆరోపణలకు సమాధాన మివ్వటం శ్రీ కరుణాకరన్ ప్రారంభించారు.

ఈ గందరగోళం జరుగుతుండగా ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు ప్రతిపక్ష సభ్యులపై పెళుతుండగా కొందరు అధికార పక్షసభ్యులు వారిని వివారించారు ఈ సమయంలో ప్రతిపక్ష సభ్యులు చెప్పులు విసరటం ప్రారంభించారు

స్పీకర్ ఈ సంఘటన జరిగిన వెంటనే సభను 10½ గంటలకు వాయిదా వేశారు

సభనుంచి ఉసంహరింపబడిన భద్రతా సిబ్బంది సభలో ప్రవేశించి ప్రతిపక్ష అధికార పక్ష సభ్యుల మధ్య నిలబడ్డారు

ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలకు శ్రీ కరుణాకరన్ సమాధానమిస్తుండగా ప్రతిపక్షాలు మొదట చెప్పులువిసిరాయి తరువాత అధికార ప్రతిపక్ష సభ్యులు ఒకరిపై ఒకరు చెప్పులు విసురుకున్నారు

ప్రతిపక్షనాయకులు శ్రీ నంబూద్రిపాద్ జుగ్గకు చెప్పు తగిలి గాయమైంది

సభలో ఈ సంఘటన జరుగుతున్నపుడు మంత్రులు, ప్రతిపక్ష నాయకులు వారి వారి సీట్లలో కూర్చొని వున్నారు

శాసన సభ గ్యాలరీలోకి నేడు కూడా ప్రేక్షకులను అనుమతించలేదు

తిరిగి వాయిదా

శాసనసభ సమావేశం నేడు దయం 10 30 గంటలకు తిరిగి సమావేశమైంది స్పీకర్ వేదిక కడుపైనుంచి భద్రతా సిబ్బంది నిలిచివున్నారు

ప్రతిపక్ష సభ్యులు తీవ్ర గందరగోళాన్ని సృష్టించినప్పటికీ ఎజెండాలోని కార్యక్రమాలను పూర్తిచేసి సభను రేపు ఉదయం 8 గంటల వరకు వాయిదావేశారు

ప్రశ్నోత్తరాల సమయం ప్రశాంతంగా ముగిసిన వెంటనే ఈ గందరగోళం, చెప్పులు విసురుకోవటం జరిగింది

ప్రశ్నోత్తరాల సమయం ముగిశాక స్పీకర్ అనుమతిని పొందకుండానే శ్రీ ఎం పి రామచన్(మా) కన్నూర్ జిల్లాలోనూ వ్యక్తిగతంగా తనపైన పోలీసుల అణచివేత చర్యలను గురించి ప్రసంగించటం ప్రారంభించారు

సభలో ఆర్డర్‌ను నెలకొల్పవలసిందిగా స్పీకర్ ఎదే ఎదే చేసిన విజ్ఞప్తులను ఆయన కాతరు చేయలేదు పోలీసు దురాగతాల గురించి తాను ముఖ్యమంత్రికి లేఖలు వ్రాశానని అయితే తనకు ఎటువంటి సమాధానం లేదని అన్నారు

తమ పార్టీకి చెందిన శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులపై పోలీసులు దాడి జరుపుతున్నారని, ఇందుకు బాధ్యులైన పోలీస్ అధికారులను సస్పెండ్ చేసి ఈ సంఘటనపై న్యాయస్థ జరిపేవరకు సభా కార్యక్రమాలు కొనసాగటాన్ని తాము అనుమతింపలేమని శ్రీ నంబూద్రిపాడ్ అన్నారు

ఈ సమయంలో పలువురు ప్రతిపక్ష సభ్యులు తాము ప్రసంగించాలని కోరారు తమపై పోలీసులు చేయిచేసుకున్నారని ఆరోపణలు చేసి నలుగురు సభ్యులు శివరామచారి ఓమెన్ (సోష) పి కుంజన్, రామచన్‌లను ప్రసంగించేందుకు అనుమతించగలనని స్పీకర్ అన్నారు

ఇందుకు సంబంధించి ఒక ప్రకటన చేయవలసిందిగా ముఖ్యమంత్రి అచ్యుతమీనన్‌ను స్పీకర్ కోరారు

శ్రీ రామచన్ ఆరోపణలను తాను మొదటగా దేశాభిమాని పత్రికలో చూచానని, రామచన్ నుండి తనకు ఎటువంటి లేఖ అందలేదని శ్రీ అచ్యుతమీనన్ చెప్పారు

ప్రతిపక్షసభ్యులు ఏమైనా ఆరోపణలు చేయదలచుకుంటే సభా కార్యక్రమాలకు ఆటంకం కలుగచేయటానికి బదులుగా సభలో వివరించవచ్చని ఆయన అన్నారు

హోంమంత్రి శ్రీ కరుణాకరన్ సమాధానం చెప్పేటపుడు కూడా గందరగోళం ద్వారా సభా కార్యక్రమాలకు ప్రతిపక్ష సభ్యులు అంతరాయం కలుగజేశారు

కన్నూర్‌జిల్లాలో కొందరు హింసాయుత ఘటనలు జరిగాయని ఒక పోలీసును రైఫిల్‌ను ఎత్తుకుపోయారని పరిస్థితితీవ్రంగా వుందని ఆయన చెప్పారు

ఈ సమయంలో మొదటిగా ప్రతిపక్ష సభ్యులు చెప్పులు విసరటం ప్రారంభించారు

శాసనసభలో నేడు జరిగిన ఘటనలకు అధికారపక్షమే కారణమని మొదట అధికార పక్షసభ్యులు ప్రతిపక్షాలపై చెప్పులు విసిరారని కేరళ కాంగ్రెస్ నాయకుడు నేదిక్కుడ పత్రికా గోష్ఠిలో ఆరోపించారు

వ్యాఖ్యకు అచ్యుతమీనన్ నిరాకరణ

శాసనసభలో చెప్పులు విసరుకోవటం రాష్ట్ర శాసనసభ చరిత్రలో ఇదే మొదటి సారని ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ అన్నారు

ఈ ఘటనపై నేను వ్యాఖ్యానించదలచుకోలేదు ఎన్నికైన ప్రతినిధులు తమ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ సభ గౌరవాన్ని కాపాడుతున్నారో లేదో ప్రజలే నిర్ణయించాలని నేను వదిలివేస్తున్నానని ఆయనన్నారు



ప్రజానాట్యమండలి సాంస్కృతికోత్సవాల ముగింపు సందర్భంగా జరిగిన బిహారంగసభలో మిక్కిలినేని నాగభూషణం, వి మధుసూదనరావు ఉత్తమ నాటికకు గాను షీల్డు నందుకుంటున్న "ఎవ్రిచ్చింది" రచయిత శ్రీ సన్యాసిరావు

ప్రజానాట్యమండలి రేడియో కార్యక్రమం

విజయవాడలో యీ నెల 7వ తేదీ నుండి 13వ తేదీ వరకు జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి కార్యక్రమాలపై ఆకాశవాణి విజయవాడ కేంద్రంనుండి 10వ తేదీ రాత్రి 8 30 గంటలకు సమీక్ష ప్రసారమవుతుంది సమీక్షకులు శ్రీ కోగంటి గోపాలకృష్ణయ్య

పశ్చిమబెంగాల్ సచివాలయం దిగ్బంధం

యువజనకాంగ్రెస్, యువజనసమాఖ్య కార్యకర్తలచే

కలకత్తా అక్టోబర్ 14

కరువు ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలు చేపట్టాలని ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్‌చేస్తూ యూత్ కాంగ్రెసు యువజన సమాఖ్య స్టూడెంట్ యూనియన్ విద్యార్థి సమాఖ్య కార్యకర్తలు నేడిక్కడ పశ్చిమ బెంగాల్ సచివాలయాన్ని దిగ్బంధం చేశారు

బ్లాక్‌మార్కెటీర్లను దొంగ నిలవదార్లను అరెస్టు చేయాలని కేంద్రం తగిన కరువు సహాయ నిధిని కేటాయించాలనే డ్యాన్సర్లను ధరించి వాలంటీర్లు ప్రభర్మగా సచివాలయం వద్దకు వచ్చారు

ప్రజా కోర్కెలపై సచివాలయాన్ని 8 గంటలపాటు దిగ్బంధంచేస్తామని విద్యార్థి యువజన సంఘాలు ప్రకటించాయి

ఈ సందర్భంగా ఉదయం 10 30గంటల వరకు మొత్తం 100 మంది వాలంటీర్లను పోలీసులు అరెస్టు చేశారు

వాలంటీర్లచే దిగ్బంధన కార్యక్రమం ప్రారంభమవటంతో అ ప్రాంతంలో బస్సుల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి ప్రయాణ సౌకర్యాలు లేక ప్రజలు కాలినడకపై పోతున్నారు

సచివాలయం ప్రాంతంలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు

రాష్ట్రపతి ఎన్నికపై రిట్ కొట్టివేత

న్యూఢిల్లీ అక్టోబరు 14

భారత రాష్ట్రపతిగా శ్రీ వళ్ళుద్దీన్ అలీ అహ్మద్ ఎన్నిక చెల్లనేరదని పెట్టుకున్న రిట్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు డివిజన్ బెంచి నేడు కొట్టివేసింది

పిటిషనర్ శ్రీ తరణ్ లాల్ సాహు నామినేషన్ సరిగ్గా రిటర్నింగ్ ఆఫీసరు సక్రమంగా నేతిరస్కరించారని కోర్టు ప్రకటించింది రాష్ట్రపతి ఎన్నిక చట్టంలోని 5వ సెక్షన్ ప్రకారం పిటిషనర్ అర్హతలు లేవని కోర్టు పేర్కొన్నది

ఎన్నికలలో పాల్గొనే వ్యక్తి రు 2,00 అనుమతి రిటర్నింగ్ ఆఫీసర్ లేక రిజర్వు బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని 1952 చట్టంలోని సెక్షన్ 5 (బి) (సి) లు కోరుతాయి

రిటర్నింగ్ ఆఫీసర్‌కు రు 2,00 చెక్కును కానుకయిచ్చానని దానిని ఆయన ఆమోదించాలని పిటిషనర్ పేర్కొన్నారు

రాజ్యాంగంలోని ఆర్టికల్ 71 (3) క్రింద పార్లమెంట్ రాష్ట్ర శాసనసభలు రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి ఎన్నికలను క్రమబద్ధం చేస్తూ శాసనాలు చేసే అధికారం పార్లమెంట్‌కు వున్నదని కోర్టు తెలిపింది

చట్టంలోని సెక్షన్ 3 (బి) (సి) ల నిబంధనలను రూపొందించేందుకు యీ అధికారాలు చాలు

పిడుగుపాటుకు 8 మంది మృతి

హైద్రాబాదు, అక్టోబరు 14

తూర్పుగోదావరి జిల్లాలోని కృష్ణాపురం గ్రామంలో ఒక గుడిసెపై పిడుగుపడి గత శనివారం పిడుగుపడి శ్రీలంకోనహా ఎనిమిది మంది మరణించారని నేడు యిక్కడకి అందిన అధికార సమాచారం తెలియచేస్తున్నది

వర్షం పడుతుండగా ఒక పొలంలోని గుడిసెలో వ్యవసాయ కార్మికులు తలదాచుకున్నారు ఆ గుడిసెపై పిడుగుపడి ఎనిమిది మంది అక్కడికక్కడే మరణించారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు మరో యిద్దరు కార్మికులు రెండు పశువులు పిడుగుపాటునుండి తప్పించుకున్నాయి గుడిసె పూర్తిగా భస్మమైపోయింది గాయపడినవారిని తుని, కాకినాడ ఆసుపత్రులకు చేర్చారు.

అరెస్టు అయిన అదృష్టవంతుడు

అమరావతి (మహారాష్ట్ర) అక్టోబరు 14

నేను ఒక గొప్ప అదృష్ట వంతుణ్ని అవుతానని తన స్నేహితులకు చోటేలాల్ జవహెరి చెపుతూ వుండేవాడు

కాని ఆ అదృష్టాన్ని పొందటానికి ఆయన అవలంబించిన దగ్గరిదారి అతని అరెస్టుకు దగ్గరిదారి అయింది

రు 100 రు 10 కరెన్సీ నోట్లను అచ్చువేసే ప్రింటింగ్ పరికరాలు యితర సామగ్రులతో గత రాత్రి ఆయన ఇచ్చాపురం రైల్వేస్టేషన్‌లో పట్టుబడ్డాడు

సైకిల్‌పై ఇద్దరి ప్రయాణానికి అనుమతి

హైద్రాబాదు అక్టోబరు 14

సైకిలుపై ఇద్దరు ప్రయాణిస్తున్నందుకు పెట్టిన కేసులను వెంటనే రద్దుచేయవలసినదిగా పోలీసు అధికారులకు రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.

సైకిల్‌పై ఇద్దరు వెళ్ళడం, రాత్రిళ్ళు లైట్ లేకుండా వెళ్ళడంవంటి చిన్న కేసులలో పోలీసుల జులుం గురించి శాసన సభ్యులు ఆందోళన వ్యక్తంచేసినదృష్ట్యా సైకిళ్ళపై ప్రయాణాలకు సంబంధించిన నేరాల సమస్య సంతటిని పరిశీలించడానికి ప్రభుత్వం నిర్ణయించి, ఆంధ్రప్రదేశ్ ట్రాఫిక్ కంట్రోలు చట్టం నిబంధనలు సవరించే వరకు ఈ ఉత్తర్వులు జారీచేసింది

కేంద్రమంత్రివర్గ సమావేశం

న్యూఢిల్లీ అక్టోబరు 14

పునర్వ్యవస్థీకరింపబడిన కేంద్ర మంత్రివర్గ మొదటి సమావేశం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షతన నేడు జరిగింది.

సమావేశం దేశంలోని సాధారణ పరిస్థితిని ప్రత్యేకంగా ఆర్థిక సమస్యలను సమీక్షించింది

పరిపాలనా సామర్థ్యాన్ని పెంచటం వివిధ ప్రాజెక్టులను త్వరితంగా పూర్తి చేయటం తక్షణ కర్తవ్యమని ప్రధాని తన సహచరులకు చెప్పినట్టు తెలిసింది

మరో ఎడిటరు అరెస్టు

మద్రాసు, అక్టోబరు 14

తమిళ దినపత్రిక "నవశక్తి" ఎడిటరు, ప్రింటర్ మరియు పబ్లిషరు శ్రీ యం, దనుష్కోడిని నేడు పోలీసులు అరెస్టుచేసి జైలుపై విడుదల చేశారు

అన్నాడి ఎం కె పత్రిక "నమదిధి" నవశక్తిపేపర్‌లో ప్రచురింపబడింది సమదిధిలో ప్రచురింపబడిన వార్త పండర్భంగా నవశక్తి ఎడిటరుతోపాటు నవశక్తి జనరల్ మేనేజర్ శ్రీ టి రామలింగంను కూడ అరెస్టు చేయటం జరిగింది.

రామచంద్రపురంలో కిరోసిన్ అమ్మకం

కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన

రామచంద్రపురం అక్టోబరు 14

ఈనెల 10 వ తేదీన కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు యిక్కడ కిరోసిన్ డీలర్ శ్రీ చింతలపూడి రామారావుచే మనుడు 800 లీటర్ల కిరోసిన్ అమ్మించారు

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెదపాటి వెంకట్రావు నాయకత్వాన జరిగిన యీ కార్యక్రమంలో శ్రీయుతులు దుంకాని సత్యనారాయణ మూర్తి, వప్పు ధవరాజు ప్రభృతులు పాల్గొన్నారు

అమ్మాన్ అక్టోబరు 14

ఒకవేళ విదేశీ సైనిక జోక్యం జరిగినచో మానే బావులను ప్రేల్చి వేయటానికి మానవ ఉత్పత్తిచేసే వలు అరబ్ దేశాలు ప్రేలుడు పదార్థాలు సిద్ధంగా పెట్టాయి.

అమెరికా అధ్యక్షులు గెరాల్డుఫోర్డ్ చేసిన బెదిరింపును పురస్కరించుకొని అరబ్ దేశాలు ఈ చర్యకు పూనుకున్నాయని వారపత్రిక అమ్మాన్ అల్‌మస్రా తెలియచేసింది.

పెత్తందార్ల దౌర్జన్యానికి లంబాడి ముదుసలి బలి

మెదక్ జిల్లావర్సాపురం తాలూకా రహీంగూడ గ్రామంలో

(విశాలాంధ్ర విలేకరి)

వర్సాపురం అక్టోబరు 13

దొంగతనం నేరంమోపి గ్రామపెత్తందార్లు పోలీసులు పెట్టిన చిత్రహింసలకు గురై మెదక్ జిల్లా వర్సాపురం తాలూకా రహీంగూడ గ్రామానికి చెందిన ఒక వృద్ధుడైన లంబాడీ మరణించాడు

గతనెల 14 వ తేదీన శ్రీ గోపాలరావు ఇంట్లో జరిగిన దొంగతనం సందర్భంగా నిర్దోషులైన లంబాడీలపై అన్యాయంగా నేరంపెట్టడమేగాక వారిని విపరీతంగా కొట్టడం జరిగింది ఈ దొంగతనం నేరం సందర్భంగా 18 వ తేదీన పైతాదాడ్ వర్సంచ్ శ్రీ రంగయ్య పోలీసుపటేలులు కిష్టాగౌడ్ బాలగౌడ్ వర్సింహారెడ్డి వట్వారి పుట్టిపోయయ్య తదితరులు కొంతమంది లంబాడీలను బలవంతంగా పైతాదాడ్‌కు తీసుకువెళ్ళి వర్సంచ్ రంగయ్య ఇంట్లో నిర్బంధించి విచక్షణ్యంగా దెబ్బలు కొట్టడమేగాక వీపులపైన పెద్ద పెద్ద బండరాళ్ళు పెట్టి గంటల తరబడి ఎండలో నిలబెట్టి క్రూరంగా హింసించారు ఈమోరమైన హింసకు తట్టుకోలేక కొంతమంది లంబాడీలు పృహతప్పి పడిపోయారు

గత 18 వ తేదీన పెత్తందార్ల మోరమైన హింసాకాండకు గురైన వారిలో శ్రీయుతులు రమణూ శేక్యా శ్యేములా గోప్యా దుర్గాప్యా మ్యావ్‌ల వారాయణ బొగ్గుల కిష్టయ్య బొగ్గుల విఠల్‌లు వున్నారు

మరుసటిరోజు వర్సాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శేడివల్లి సబ్ ఇన్‌స్పెక్టర్‌లను పైతాదాడ్‌కు గ్రామాధికారులు రప్పించి వారి ఎదురుగా కూడ లంబాడీలను విపరీతంగా కొట్టినప్పటికీ పోలీస్ అధికారులు మౌనం వహించారు

దొంగను చూపించమని లంబాడి శ్రీ సోమ్లాను పోలీసు అధికారులు నిర్బంధించి అందోలు తాలూకా పేకుమాలు గ్రామానికి తీసుకెళ్ళారు విపరీతంగా దెబ్బలుతిన్న శ్రీ సోమ్లా ఆరోగ్యం అందోళనకరంగా వున్నదని గ్రహించిన వెంటనే అతనిని 22 వ తేదీన నిర్బంధం నుండి వదిలివేశారు ఈ విషయాన్ని ఎవరికైనా ఫిర్యాదు చేసినవక్షంలో నేనులో యిరికించుతానని పైకోస్ అధికార్లు బెదిరించారు

శ్రీ సోమ్లా దెబ్బలకు కృంగి కృశించి యీ నెల ఒకటవతేదీన మృతి చెందాడు అధికారుల బెదిరింపులతో భయపడిన ఆయనబంధువులు 2 వతేదీన శవాన్ని దహనం చేశారు

అయితే ఇతరులు యీ విషయాన్ని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు దృష్టికి తీసుకు వెళ్ళారు సంఘటనకు బాధ్యులైన అధికారులు పెత్తందార్లపై వెంటనే కేసు నమోదుచేసి శిక్షించవలసినదిగా తీసుకొనాలని కోరారు

ఈ నెల 25 న శ్రీ చెన్నారెడ్డి పదవీ స్వీకారం

యు పి గవర్నర్‌గా

హైద్రాబాదు అక్టోబరు 13

మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఈ నెల 25 న ఉత్తరప్రదేశ్ గవర్నరుగా పదవీ స్వీకారం చేస్తారని తెలుస్తున్నది

ఆయన ఈనెల 21 న ఇక్కడినుంచి ఢిల్లీ బయలుదేరుతారు శ్రీ రెడ్డి అధిష్ఠాన వర్గంతో చర్చలు జరిపి నేటిసాయం తిరిగి హైదరాబాద్ వచ్చారు

కేంద్ర విద్యామంత్రి బెర్లిన్ పయనం

న్యూఢిల్లీ అక్టోబరు 14

జర్మనీ ప్రజాతంత్ర రిపబ్లిక్‌లో మూడు రోజుల పాటు పర్యటించేందుకు కేంద్ర విద్యా శాఖ మంత్రి శ్రీ నూరుల్ హసన్ నేడు బెర్లిన్ బయలుదేరారు

బెర్లిన్‌లో పర్యటన పూర్తి చేసుకుని పారిస్‌లో జరిగే యునెస్కో సమావేశంలో పాల్గొనేందుకు శ్రీ హసన్ వెళతారు.

నల్లమందు స్మగ్లింగ్

లక్నో అక్టోబరు 14

ఉత్తరప్రదేశ్ నుండి నల్లమందును దొంగదారులగా రవాణాచేస్తూ అక్కడి పేదలు ధనికులౌతున్నారనీ ధనికులు కోటీశ్వరులౌతున్నారనీ యు యస్ ఐ వార్తా సంస్థ తెలుపుతోంది

ఉత్తర ప్రదేశ్‌లో పారీనా పండించబడుతున్న 24 000 కిలోల నల్లమందులో సగం దొంగదారులగా రవాణా అవుతున్నది

ఉత్పత్తి దాదాపుగా కిలోకు రు 250 ముడుతున్నాయి అక్కడినుండి ఢిల్లీ బొంబాయి కలకత్తా మద్రాసులకు చేరేవరకు వాటి ధర నాలుగు రెట్లకు మించుతున్నది ఈ వటనాల నుండి నల్లమందు ఎక్కువగా చైనా అమెరికా, జపాన్‌లకు ఎగుమతి అవుతున్నది

నల్లమందు దాని ఉప ఉత్పత్తులను ఎక్కువభాగం ధారత్‌నుండి ఎగుమతి చేసుకునే దీర్ఘకాలిక ఒప్పందాన్ని అమెరికా కుదుర్చుకున్నది.

రాజ్యసభకు డి.ఎం.కె. సభ్యుని ఎన్నిక రద్దు

మద్రాసు అక్టోబరు 14

తమిళనాడు శాసనసభనుంచి రాజ్యసభకు గత మే నెలలో జరిగిన ద్వైవార్షిక ఎన్నికలలో శ్రీ వలంపురిజాన్ (డి యం కె) ఎన్నిక చెల్లనేరదని మద్రాసు హైకోర్టు నేడు తీర్పు చెప్పింది.

సమిష్టి భద్రత, శాంతికై పోరాటం

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పిలుపు

మాస్కో అక్టోబరు 13

సమిష్టి భద్రత శాంతి సహకారం దేశాల మధ్య సత్సంబంధాలకోసం అనియత ప్రజాసేకం పోరాటం కొనసాగించాలని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నేడు పిలుపిచ్చింది.

అంతర్జాతీయ కొనసమస్యాన్ని తిరుగులేనిదిగా చేసేందుకు ప్రపంచ ప్రజాసేకం పోరాటం సాగించాలని కూడా తెలిపింది

అక్టోబర్ విప్లవ 57 వ వార్షికోత్సవ సందర్భంగా పార్టీ కేంద్ర కమిటీ ఒక సందేశం విడుదల చేసిందని టాస్ ప్రకటించింది ఎలిన్న సామాజిక వ్యవస్థలుగల దేశాలమధ్య సంబంధాలకు శాంతియుత సహజీవన సూత్రాలు ఒక పద్ధతిగా రూపొందేందుకు ప్రజలందరూ కృషిచేయాలని ఉద్బోధించింది

దూరాక్రమణదాడుల ప్రతీక అభివృద్ధి నిరోధక శాంతి వ్యతిరేక శక్తుల కుట్రలను బహిర్గతం చేయాలి అని చెప్పింది

విముక్త ప్రజలకు జేజేలు

వలసవాద బంధనాలను తెంచేసుకుని స్వాతంత్ర్యాన్ని పటిష్టం చేసుకుని సామాజిక ప్రగతికై పోరాడుతున్న దేశాల ప్రజలకు కేంద్ర కమిటీ జేజేలు పలికింది. "సామ్రాజ్యవాదం, జాత్యహంకారాలకు వ్యతిరేకంగా స్వేచ్ఛ జాతీయ స్వాతంత్ర్యాలకోసం పోరాడుతున్న వలస, పరాధీన దేశాల ప్రజాసేకానికి సంపూర్ణ సంఘీభావం ప్రకటించింది

ప్రజల మధ్య స్నేహంకోసం శాంతికోసం సామ్రాజ్యవాదం; అభివృద్ధి నిరోధకులు యుద్ధాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న శక్తులన్నిటినీ సంఘటిత పరుస్తున్న సోవియట్ లెనినిస్టు విదేశాంగ విధానంవల్ల కేంద్ర కమిటీ హర్షం వెలిబుచ్చింది

బోధర కమ్యూనిస్టు వర్కర్స్ పార్టీల సుద్దేశించి మార్క్సిజం లెనినిజం కార్మిక వర్గ అంతర్జాతీయతలనే అడంతలమైన పునాదిపై ప్రపంచ కమ్యూనిస్టుల ఐక్యతా సంఘీభావం బలియంగా రూపొందాలి అని తెలిపింది

సైనిక ఆయుధాల పరిమితీకరణకు స్వస్తి చెప్పి సార్వత్రిక నిరాయుధీకరణ వైపు పురోగమనాన్ని ప్రారంభించాలని సోవియట్ సూచించింది.

ఈ మహత్తర లక్ష్యసాధనలో వున్న సంక్లిష్టత తెలిసినప్పటికీ పాక్షిక నిరాయుధీకరణ పర్యటనను సోవియట్ యూనియన్‌యే మొదట చేపట్టేందుకు సిద్ధంగా వున్నదని ప్రావ్దా తెలిపింది

యూరప్ భద్రత మహాసభలో పాల్గొనే వారు సహకారాన్ని ప్రోత్సహిస్తే మధ్య యూరపలో ఆయుధాల తగ్గింపుపై కొన్ని నిర్దిష్ట పరిశీలను పాటించవచ్చుననే అభిప్రాయాన్ని ప్రావ్దా వ్యక్తం చేసింది.

రాష్ట్రంలో బస్సుల జాతీయకరణ

ముఖ్యమంత్రి పునరుద్ఘాటన

విశాఖపట్నం అక్టోబరు 14

రాష్ట్రంలోని అన్ని బస్సు సర్వీసులను నాలుగైదు సంవత్సరాలలో జాతీయం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు విస్పష్టం యిక్కడ చెప్పారు

రు 30 లక్షల బస్ డిపో నిర్మాణానికి శంకుస్థాపనచేస్తూ మోటారువాహనాల చట్టం క్రింద బస్సులవల్ల వచ్చే ఆదాయములో కొంత భాగాన్ని ప్రయాణికుల సౌకర్యాలు పెంచేందుకు ఉపయోగించటం జరుగుతున్నదన్నారు

విశాఖపట్నం ప్రాధాన్యతను పెంచుతూ వివిధ సౌకర్యాలు కలిగించిన్నందాన్ని అభివృద్ధి పరచవలసిన అవసరం ఎంతైనా వున్నదన్నారు.

ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పిన ఆర్ టి సి జనరల్ మేనేజర్ శ్రీ అజిత్ సింగ్ మాట్లాడుతూ విశాఖపట్నం శ్రీకాకుళం జిల్లాలలో పాటు రాష్ట్రంలో మరో 180 బస్ రూట్లను జాతీయం చేయటం జరుగుతున్నదన్నారు

ప్రకటన

మెస్సర్స్ ఆటోమొబైల్ ప్రొడక్ట్స్ ఆఫ్ ఇండియా లి.,

లాల్‌బహదూర్‌శాస్త్రి మార్గ్, భాండుప్ బాంబే 400078

మెస్సర్స్ వేణుగోపాల్ ఆటో ఎంటర్‌ప్రైజెస్ లబ్బీపేట, బందరురోడ్, విజయవాడ 10 వారిని మాచే తయారుచేయబడు లాంబ్రెట్టా 150 MAC175S స్కూటర్లు మరియు 3 వీలర్సు (ఆటోరిక్షాలు)కు ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా, గుంటూరు జిల్లాలకు అనుమతిపొందిన పంపిణీదారులుగా 1-10-74 నుండి నియమించుటకు సంతసించుచున్నాము

1 ది 21-10-74 న ఉదయం 10 గంటలనుండి పై అడ్రసునందు స్కూటరులకు 3 వీలర్సు (ఆటోరిక్షాలు)కు అర్డరులు స్వీకరింపబడును

2 నేటివరకువున్న అర్డరులకు సప్లయి చేసిన తరువాత క్రొత్తగా స్వీకరింపబడు అర్డరులకు సప్లయి చేయబడును

ప్రకటన

వేణుగోపాల్ ఆటో ఎంటర్‌ప్రైజెస్

లబ్బీపేట, బందరురోడ్ — విజయవాడ-10

మెస్సర్స్ ఆటోమొబైల్ ప్రొడక్ట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారిచే లాంబ్రెట్టా 150 cc MAC 175 S స్కూటరులకు, మరియు 3-వీలర్సు (ఆటో రిక్షాలకు) ఆంధ్రప్రదేశ్ నందలి కృష్ణా, గుంటూరు జిల్లాలకు మేము అనుమతి పొందిన పంపిణీదారులుగా నియమింపబడితిమని ప్రకటించుచున్నాము. ది 21-10-74న ఉదయం 10 గంటల నుండి ఆర్డరులు స్వీకరించబడునని తెల్పుటకు సంతసించుచున్నాము

నేటివరకు ఉన్న ఆర్డరులకు సప్లయి చేసిన తరువాత క్రొత్తగా స్వీకరింపబడు ఆర్డరులకు సప్లయి చేయబడును వివరములకు పై అడ్రసునందు సంప్రదింపవలసిందిగా కోరుచున్నాము

విశాలాంధ్ర

1974 అక్టోబరు 15 మంగళవారం

ప్రజా నాట్యమండలి

మూడు దశాబ్దాలక్రితం ఆంధ్ర నాటక కళారంగంలో ఒక గొప్ప అభివృద్ధికర పరిణామాన్ని తీసుకొనివచ్చి ఆనాటి ప్రజా జీవితాన్ని ఎంతో ఉత్తేజపరచి అనేక ప్రాచీన కళా రూపాలను పునరుజ్జీవింప చేసిన ప్రజా నాట్యమండలిని తిరిగి నేడు పునరుద్ధరించటం ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక రంగంలో ఎంతో హర్షించ దగిన విషయం

సామాజిక వాస్తవికతతో సంబంధం లేని కళలు సాహిత్యం సామాజిక పురోగమనానికి తోడ్పడలేవు సార్వజనీనత, శాశ్వత విలువలు కూడా సమకాలీన ప్రజా జీవితంతో నిమిత్తం లేకుండా ఆకాశంలో విహరించలేవు శిల్పం పేరుతో వస్తువును విస్మరించినా అది కేవలం గారడీయే అవుతుంది సామాజిక వాస్తవికత నుండి పలాయనం చిత్తగించడమే అవుతుంది

ఈ పెడ ధోరణు లన్నింటిని అధిగమించి ప్రజా జీవితానికి నాటకకళను అత్యంత సన్నిహితంగా తీసుకొని రావడమే సామాజిక ప్రయోజనాన్ని లక్ష్యంగా నిర్దేశించుకోవడమే ప్రజా నాట్యమండలి నిర్వర్తించిన చారిత్రాత్మక పాత్ర

అంతేకాదు నవయుగాంధ్ర నిర్మాతలైన కందుకూరి, గురజాడ మున్నగు మహనీయులు ప్రారంభించిన సాంస్కృతిక పునరుజ్జీవ నోద్యమాన్ని ప్రజానాట్యమండలి కొనసాగించింది దేశభక్తిని, జాతీయ చైతన్యాన్ని రగుల్కొలిపింది పీడిత ప్రజా పోరాటాలను ప్రతిబింబించింది అనేక మంది యువ కళాకారులను నిష్ణాతులుగా చేసింది

స్వాతంత్ర్య సంపాదనానంతరం ఈ నాటివరకు జాతీయోద్యమ లక్ష్యాలు నెరవేరకపోవడంవలన, రావలసిన సామాజిక, ఆర్థిక పరిణామాలు రాకపోడంవల్ల ప్రజా జీవితం అల్లకల్లోలంగాఉంది. ఆశా, నిరాశలమధ్య అభివృద్ధికర భావాలకు అభివృద్ధి నిరోధక భావాలకు మధ్య తీవ్ర సంఘర్షణ జరుగుతూంది. అట్టి సంఘర్షణ సాంస్కృతిక రంగంలో కూడా కానవస్తూంది మతవాద, మితవాద, తిరోగమ భావాలు పలాయనవాద ధోరణులు ఒక వైపున- కుహనా విప్లవవాద, ఉగ్రవాద భావాలు మరొక వైపు విజృంభించి ప్రజల మనో వీధులను ముఖ్యంగా యువతను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి

ఈ తరుణంలో సామాజిక విప్లవాన్ని సరియైనమార్గంలో నడిపించే చోదకశక్తులను ప్రోది చేయవలసిన, ప్రబోధించవలసిన కర్తవ్యం ప్రగతిశీల సాహితీపరులపైన, కళాకారులపైన ఎంతేని ఉంది సమాజంలో అట్టడుగున పడిఉన్న పీడితులను తాడితులను మేల్కొలిపి, వారి విముక్తికి, విప్లవపోరాటోన్ముఖులుగా చేయవలసిన బాధ్యతను నిర్వర్తించవలసిఉంది

ఇట్టి పరిస్థితుల్లో ప్రజా నాట్యమండలిని పునరుద్ధరించడానికి రాష్ట్ర యువజన సమాఖ్యవారు చొరవతీసుకొని ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్యమండలి సాంస్కృతికోత్సవాలను విజయవాడలో గత వారం రోజులుగా జయప్రదంగా నిర్వహించడం అభినందనీయం రాష్ట్ర నలుమూలల నుండి వందలాది కళాకారులు సమధికోత్సాహంతో ఈ ఉత్సవాలకు హాజరై, సమకాలీన జీవితాన్ని ప్రతిబింబించే అనేక నాటికలను, నాటకాలను, జానపద కళారూపాలను ప్రదర్శించారు. విజయవాడ పురవీధులలో కళాకారులందరూ అపూర్వమైన ప్రదర్శన జరిపారు ప్రజానాట్యమండలిలో ఇదివరకు ప్రముఖులుగా ఉన్న వారందరూ ప్రజానాట్యమండలిని పునరుద్ధరించడానికి అన్ని విధాల సాయపడి తమ అమూల్యానుభవాలను నేటి యువతరానికి అందించడానికి రావడంకూడా హర్షించదగిన విషయం

ఉత్సవాల ఆఖరున జరిగిన మహాసభలో నిర్దిష్ట కార్యక్రమాన్ని ప్రణాళికను రూపొందించారు అభ్యుదయ ప్రజాతంత్ర శక్తు లన్నింటిని సమీకరించి సోషలిస్టు సమాజ నిర్మాణ లక్ష్యాన్ని సాధించడానికి పూనుకోవడమే ప్రజా నాట్యమండలి ప్రధాన కర్తవ్యంగా నిర్దేశించారు

ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలితిరిగి తెలుగుదేశ సాంస్కృతిక రంగంలో విప్లవాత్మకమైన పరిణామాలకు, ప్రగతిశీల ప్రజా ఉద్యమాల పురోగమనానికి ఉత్తేజం కలిగించుతుందని అందు కనువైన పటిష్టమైన నిర్మాణాన్ని సంతరించు కొంటుందనీ ఆశించుతున్నాం.

విజయవాడలో 20 వేల మందితో అపూర్వ సాంస్కృతిక ప్రదర్శన

ప్రజానాట్యమండలిఉత్సవాలు మహాసభలముగింపుసందర్భంగా

విజయవాడ, అక్టోబరు 13

ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి సాంస్కృతికోత్సవాల ముగింపు సందర్భంగా నేడిక్కడ 20 వేల మంది కళాకారులు, ప్రజలతో పురవీధులుగుండా అపూర్వ సాంస్కృతిక ప్రదర్శనజరిగింది

లక్ష మంది ప్రజలను ఉర్రూతలూగించిన ఇంతటి మహా ప్రదర్శన విజయవాడ చరిత్రలో ఎన్నడూ కనివినీ ఎరుగనిది కళారంగ ప్రముఖులన్నారు

ప్రదర్శన అగ్రభాగాన శోభిమోగిస్తున్న క్రామికుడి వేషంతోఉన్నప్రజల విజయపతాకపు బానర్ ఉన్నాయి వెనుక ప్రజానాట్యమండలి మహావళ ప్రతినిధుల దళం వినాదాలిస్తూ నడిచింది.

తర్వాత ఇరవీదుస్తుల్లోఉన్నదళం తంజీరాలతో వలయాకారంగా ఏర్పడి నృత్యాలు చేసింది

ఎద్దులబండిపై ఉన్న గాయకుడు ప్రధాన దళం నాంపల్లి స్టేషనుకాడ వంటి జానపద గీతాలతో ప్రజలను విశేషంగా ఆకర్షించింది

వారి వెంట అమ్మం బుర్రకథ దళం కదిలింది

కృష్ణలంక దళులబృందంతో తేజతరమైన నంగీతం అందించగా సుత్తులు పట్టుకున్న కార్మికులు కొడవళ్ళు పట్టుకున్న కర్షకులు అయబద్దంగా అడుగులువేస్తూ నృత్యం చేస్తూ సాగిపోయారు ప్రఖ్యాత డ్యాన్సర్ శ్రీ సంపత్కుమార్ ఈ నృత్యంలో పాల్గొన్నారు

ఒక వెంబర్లో కత్తి సుత్తి నృత్యంలో సినీ దర్శకులు శ్రీ వి మధుసూదనరావు, మిక్కిలినేని పాల్గొని నృత్యం చేస్తున్న దృశ్యం ప్రజలను విశేషంగా ఆకర్షించింది

వారి వెంట సినీ నటులు నాగభూషణం మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి కాకరాల సినీ దర్శకులు తిలక్ లెనిన్‌బాబు వి మధుసూదనరావు ప్రముఖ అభ్యుదయ రచయిత బొల్లిముంత శివరామకృష్ణ నడిచారు

అనేకుల ఎడ్లబళ్ళపై వివిధ వేషాలున్నాయి ఇద్దరు లాల్చీపెద్ద మడతగా కోంచేస్తుండగా ఇద్దరు పేదలు పక్కనే ఆకులు ఏరుకునే దృశ్యం ఒక బండిపై ఉంది. ప్రముఖనటి సీతాంత ఒక పేదరాలి వేషం ధరించింది.

మద్రాసు ప్రజానాట్యమండలి కళాకారులు సినీనటులు అయిన శ్రీయుతులు కాకరాల పొట్టి ప్రసాద్, మస్తాన్‌రావు సి శేషగిరి చుట్టూ యువకళాకారులంతా వలయంగా ఏర్పడి నృత్యాలు చేశారు ఒక ఉత్తేజకరమైన దళంలో సినీ నటులు కాకరాల ఇరానీ నృత్యంలో తంజీరా చేపట్టి అందరితోనూ అడుగులుకలిపారు ఏలూరుర్డు పెంబరులో ట్రావిక్ బలెండ్ వద్ద సినీనటి లక్ష్మి మత్తి కొడవలి నృత్యంలో పాల్గొనడంచూసినవులనువిశేషంగా ఆకట్టుకుంది

మరొక బండిపై వరంగల్ గొల్లసుద్దుల దళం ప్రజలను హుషారు చేసింది జానియర్ నాజర్ బుర్రకథ దళం "ప్రజా నాట్యమండలిని చూడా ప్రజల కోసమై లేచెరా" లాంటి ఉద్వేగపూరితమైన పాటలుపాడింది

లెనిన్ భవన్‌నుండి బయలుదేరిన ప్రదర్శన అనేక కేంద్రాలలో ఆగి ప్రదర్శన లివ్వడంతో ట్రావిక్ గంటల తరబడి బంద్ అయింది. పెద్ద ఎత్తున బయమింతబడిన పోలీసు దళం ట్రావిక్‌ను అదుపులోపెట్టింది

ప్రజానాట్యమండలి కార్యకర్తలు ప్రతి ప్రదర్శన చుట్టూ శ్రద్ధతో వలయాలు ఏర్పరిచి ముందుకు తోసుకొస్తున్న జనాన్నిఆ కార్యక్రమాన్ని అత్యంత క్రమశిక్షణాయుతంగా సాగించారు. విభిన్నమైన కళారూపాలతో ఒకే ప్రదర్శన ఇంత పెద్ద ఎత్తున జరవడం నగరంలో పెద్ద సంచలనం రేకెత్తించింది.

శ్రీ నాగభూషణం

శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు

బహిరంగసభ

ప్రదర్శన అనంతరం జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభకు ప్రజానాట్యమండలి నూతన అధ్యక్షులుగా ఎన్నికయిన రక్త కన్నీరు నాగభూషణం అధ్యక్షత వహించారు

శ్రీయుతులు మధుసూదనరావు, అల్లి రామలింగయ్య మిక్కిలినేని తిలక్ తమ్మారెడ్డి కృష్ణమూర్తి ముక్కామల నాగభూషణం తమ్మారెడ్డి సత్యనారాయణ, దాసరి నాగభూషణం సుంకర సత్యనారాయణ బొల్లిముంత శివరామకృష్ణ, అప్పన్న, కొడాలి అదిశేషయ్య, కాకరాల పొట్టి ప్రసాద్, సంపత్కుమార్ వేదికపై ఆసీనులయ్యారు

సినిమా దర్శకులు శ్రీ వి మధుసూదనరావు ప్రసంగిస్తూ, మహోజ్వల చరిత్రగల ప్రజానాట్యమండలిపునరుద్ధరణవల్లహర్షాన్ని వ్యక్తంచేస్తూ, ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్ళటంలో పూర్తి అండదండలుండగలవని ప్రకటించారు

అనాడు, ప్రజా నాట్య మండలి పాసిస్టు ప్రమాదాన్ని, గురజాడ వీరేశలింగం వంటి సంస్కర్తల జీవిత విశేషాలనూ హిందూ ముస్లిమ్‌లు ఐక్యం కావలసిన అవసరాన్ని వివరించే కళారూపాలను చేబట్టి ప్రజలను చైతన్యవంతులను చేసింది అదే విధంగా అభివృద్ధి చెందిన ఆధునిక సాంకేతిక విజ్ఞానాలను పొందువరచి ప్రజా సమస్యలను ప్రతిబింబించే కళా రూపాలను చేపట్టి ముందుకు సాగవలసిందిగా ఉద్బోధించారు

ఇందుకు ప్రజానాట్యమండలి ఆశయాలనుఆమోదించేవిన్నరాజకీయ అభిప్రాయాలుగల వారందరినీ సమీకరించవలసిందిగా కోరారు

ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయిన శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేయాలనే పున్నత ఆశయంతో ఆనాడు ప్రజా నాట్యమండలి స్థాపించబడిందని, సాంఘిక నాటకాలను, ప్రాచీన కళారూపాలను చేపట్టి తెలుగు నాటక రంగంలో ఒక మలుపు తీసుకవచ్చిందని అన్నారు

కళ ప్రజల కోసమేనన్న లక్ష్యంతో ప్రస్తుతం అయోమయ స్థితిలోనున్న నాటక రంగానికి ఒక మార్గం చూపేందుకు క్లిష్టతరమైనప్పటికీ ప్రజా నాట్యమండలి పునరుద్ధరణ కార్యక్రమాన్ని యువజన సమాఖ్య చేపట్టింది మేము తలపెట్టిన యీ కార్యక్రమానికి అనాటి ప్రజా నాట్యమండలి ప్రముఖులు ఇతర పెద్దలు యిచ్చిన ప్రోత్సాహం మమ్మల్ని ఉత్తేజపరచిందని తెలుపుతూ భవిష్యత్తులో కూడా సంపూర్ణ సహకారాలనుఅందజేయవలసిందిగాకోరారు

సాంస్కృతికోత్సవాలను మహాసభను నిర్వహించటంలో అన్నివిధాలా సహాయ సహకారాలందించిన వారందరికీ మూతన కార్యవర్గం తరపున ఆయన అభినందనలు తెలియచేశారు

శ్రీ అల్లి రామలింగయ్య ప్రసంగిస్తూ ఈనాడు జాతీస్థితిలో వుండటానికి ప్రజా నాట్యమండలే కారణమన్నారు ప్రజానాట్య మండలి వ్యవస్థాపకులైన శ్రీ రాజారావు గారే తనను సినిమారంగానికి పరిచయం చేశారని అన్నారు

అనాటి ప్రజానాట్యమండలిలో తాను పాడిన కొన్ని గేయాలను వినిపించారు

శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి ప్రసంగిస్తూ, ఈనాడు వివిధ కళారూపాలతో కళాకారులు జరిపిన ప్రదర్శనగతస్మృతులను జ్ఞప్తికి తెచ్చిందన్నారు

అనాటి ప్రజానాట్యమండలికిగల ఉజ్వల చరిత్రను వివరించారు

సినీ దర్శక - నిర్మాత శ్రీ తిలక్ ప్రసంగిస్తూ అయోమయ స్థితిలోవున్న వారందరికీ ప్రజానాట్యమండలి ఒక మార్గాన్ని చూపా అన్నారు వర్గపోరాటం ముగిసేవరకు ప్రజా నాట్యమండలి తన ప్రయత్నాలను దీక్షతో సాగింపతగదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

శ్రీ ముక్కామల నాగభూషణం ప్రసంగిస్తూ యదాతథ పరిస్థితి కొనసాగేట్లు చూచేందుకు అవసరమైతే ఇంకా వెనక్కు నెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్న ఈ తరుణంలో ఆలోచనాత్మకమైన రేకెత్తించే సాంస్కృతిక జిజ్ఞాసను రెచ్చగొట్టాలని ఆయన కోరారు

ఈ ఉత్సాహ వాతావరణంలో అక్కడికక్కడే రచించి వాణీలుకట్టిన గేయాలను శ్రీ కోగంటిగోపాలకృష్ణయ్య ఉత్తేజకరంగా వినిపించారు

ఇంకా శ్రీ సంపత్కుమార్, కాకరాల ప్రసంగించారు

తొలుత అహ్వానసంఘ అధ్యక్షుడు జింగ్ కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు వక్తలను వేదిక పైకి ఆహ్వానించారు

సభా ప్రారంభంలో కార్మికపురం ప్రజా నాట్యమండలివారు కొన్ని గేయాలు ఆలాపించారు

బహుమతి ప్రదానం

ప్రజా నాట్య మండలి సాంస్కృతికోత్సవాల సందర్భంగా జరిగిన పోటీలలో గెలుపొందిన వారికి సినీ దర్శకులు శ్రీ మధుసూదనరావు బహుమతి ప్రదానం చేశారు

నాటకాలలో ఒంగోలు వారి జగన్నాథ రథ చక్రాలు"కు విజయవాడవారి వాస్తవం కు ఉత్తమ బహుమతులు లభించాయి

విజయవాడ వారి సమాజం మారాలి" విజయవాడ ఎర్రమట్టి హైదరాబాద్ వారి ఇనుప తెరలు' నాటకాలకు ప్రత్యేక బహుమతులు లభించాయి

నాటికలలో విశాఖవారి ఎస్పొన్సిబిలిటీ కి గుంటూరువారి ఎవరుదొంగ పోలవరం వారి చలిజ్వరం" లకు ఉత్తమ బహుమతులు లభించాయి

గుంటూరువారి మహాత్ముడు మళ్ళీ వస్తే విజయవాడవారి నీరుపోయ్ లకు ప్రత్యేక బహుమతులు లభించాయి

హైద్రాబాద్‌వారి ఆరవిజ్ఞాన నృత్య నాటికకు ఉత్తమ బహుమతి లభించింది

ఏకపాత్రలలో స్పార్టకస్" వేసిన నెల్లూరుకు చెందిన శ్రీ దశరథరామిరెడ్డి ప్రథమ బహుమతిని గెల్చుకున్నారు

బిత్తరగాడు" వేసిన కిరణ్, సీతారామరాజు" వేసిన బి రాధాకృష్ణ మల్లిఖార్జున రెడ్డి ప్రత్యేక బహుమతులనుగెల్చుకున్నారు

చిత్రవేషాలలో బుడబుక్కలవాడు" వేసిన రాము ఉత్తమ బహుమతిని గెల్చుకున్నారు

పురుషుల పాటల పోటీలలో శ్రీ రామచంద్రారెడ్డి (హైదరాబాద్) ఉత్తమ బహుమతి శ్రీ రాజా కృష్ణ (హుజూర్‌నగర్) శ్రీ వ్రతు (హైదరాబాద్) గని (నందిగామ) లకు ప్రత్యేక బహుమతులు లభించాయి

మహిళల పాటల పోటీలలో సి హెచ్ లక్ష్మి (గుంటూరు) ఉత్తమ బహుమతి కమలమ్మ (వరంగల్) సౌభాగ్యం (హైదరాబాద్) ప్రత్యేక బహుమతులను గెల్చుకున్నారు

బృందగానాలలో రామచంద్రారెడ్డి బృందం(హైదరాబాద్)కు ఉత్తమ బహుమతి లభించింది

బుర్రకథలలో ఏలూరు కనకారావు దళంకు ఉత్తమ బహుమతి రామచంద్రపురం బాబూరావు దళానికి ప్రత్యేక బహుమతి లభించింది.

హరికథలలో అక్కమ్మాచార్యులు (రామచంద్రపురం) బహుమతిని గెల్చుకున్నారు

గొల్లసుద్దులు" లలో కమలమ్మ దళం (వరంగల్) ఉత్తమ బహుమతి గెల్చుకుంది

జానపద నృత్యాలలో "రిక్షావాలా ప్రదర్శించిన శ్రీ గోపాలరావు ఉత్తమ బహుమతిని గెల్చుకున్నారు కంచికాచర్ల వారి వచ్చవచ్చని చేలు"కు ప్రత్యేక బహుమతి లభించింది.

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నాగభూషణం, నల్లూరి

విజయవాడ, అక్టోబరు 13

ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా శ్రీ నాగభూషణం (సినీనటులు), శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు

విన్న ఇక్కడ ప్రారంభమైన ప్రజా నాట్య మండలి మహాసభలు విజయవంతంగా ముగిశాయి నేటి సాయంత్రం మహాసభ 51 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది

అంతకుముందు కార్యకలాపాల వివరికను నిందనానలిని కొన్ని సవరణలతో మహాసభ ఆమోదించింది

ప్రజానాట్యమండలి పోషకులుగా శ్రీయుతులు కాట్రగడ్డ శ్రీనివాసరావు (యం పి) వి మధుసూదనరావు, జాతినేని ప్రకాశరావు టి చలపతిరావు మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి గుమ్మడివెంకటేశ్వరరావు తమ్మారెడ్డి కృష్ణమూర్తి, డాక్టర్ పి నారాయణరెడ్డి శి బి తిలక్ అల్లి రామలింగయ్య శ్రీ నివాస చక్రవర్తి ముక్కామల నాగభూషణం, శ్రీమతి జి వరలక్ష్మిలను మహాసభ ఎన్నుకుంది

ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు బొల్లిముంత శివరామకృష్ణ సుంకర సత్యనారాయణ కోగంటి గోపాలకృష్ణయ్య కొడాలి అదిశేషయ్య పిహెచ్ అప్పన్న గజ్జెల నల్లారెడ్డి ఎన్నికయ్యారు

కార్యదర్శులుగా శ్రీయుతులు వి మోహన్‌దాస్, టి కృష్ణ, జె. సీతారామయ్య, యం జి రామారావు ఎన్నికయ్యారు

ఒక ఉపాధ్యక్షుని ఒక కార్యదర్శిని, కోశాధికారిని కో ఆప్ట్‌చేసుకునే అధికారాన్ని మహాసభ కార్యవర్గానికిచ్చింది

పత్రికల వారితో నాగభూషణం, నల్లూరి ఇష్టాగోష్ఠి

విజయవాడ అక్టోబరు 13

ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన శ్రీ వి నాగభూషణం శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు నేడు పత్రికలవారితో ఇష్టాగోష్ఠి సమావేశం జరిపారు

ఈ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నాగభూషణం గత 5 6 సంవత్సరాలుగా ప్రజా నాట్యమండలి పునరుద్ధరణకు అనేక ప్రయత్నాలు జరిగాయని, నేటికి అ కృషి వలించి ఒక రూపం దాల్చిందని అన్నారు

ప్రజానాట్యమండలి ప్రజలను చైతన్యవంతులను చేసే స్వతంత్ర సాంస్కృతిక సంస్థ ఇది ఏ రాజకీయ పార్టీకి అనుబంధ సంస్థకాదు ఈ సంస్థకు గతంలోగల కీర్తి ప్రతిష్ఠలను పోగొట్టకుండా ముందుకు తీసుకు వెళ్ళాలనే వుద్దేశంతోనే వ్యాపకపూర్వకంగా పనిచేయాలని కాంక్షిస్తూనే అధ్యక్ష బాధ్యతలను నిర్వహించేందుకు నేను అంగీకరించాను అని ఆయనన్నారు

ప్రజా నాట్యమండలికి జిల్లా, తాలూకా స్థాయిలో శాఖలున్నప్పటికి భావ సారూప్యత గల ఇతర సంఘాలను కూడా అనుబంధించుకోవాలని విశాల ప్రాతిపదికపై ప్రజా నాట్యమండలిని నెలకొల్పాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు

శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 12 జిల్లాలలో ప్రజా నాట్యమండలి కమిటీలను ఎన్నుకుటు చేయటం జరిగిందని ఈ12 జిల్లాలనుండి 500మందికి పైగా కళాకారులు వివిధ జానపద ఆదునిక కళారూపాలను సాంస్కృతికోత్సవాల సందర్భంగా ప్రదర్శించారని తెలియచేశారు

ప్రజా నాట్యమండలికి 150 అనుబంధ శాఖలున్నవని, 100 శాఖలనుంచి 400 మంది ప్రతినిధులు మహాసభలో పాల్గొన్నారని అన్నారు

ఆనాటి ప్రజానాట్యమండలిలోని ప్రముఖులను గౌరవించాము మహాసభల ముగింపు సందర్భంగా వివిధ కళారూపాలతో జరిగిన ప్రదర్శన అందులో మద్రాసు నుంచి వచ్చిన అభిమానులుకూడా పాలొనటంమమ్మల్ని ఉత్తేజ పరచిందని ఆయనన్నారు

మేము [illegible] చాలా మహాసభలు [illegible] విజయు[illegible] మని తెలిపారు

సినీ కళాకారుల క్రికెట్ పోటీలో త్రొక్కిసలాట

న్యూఢిల్లీ, అక్టోబరు 14

క్రికెట్ ఆడుతున్న తమ అభిమాన సినీ నటులను దగ్గరగా చూడాలని సి ఐ సి గ్యాలరీలోకి త్రోసుకువస్తున్న ప్రేక్షకులను నిరోధించాలని పోలీసులు చేసిన ప్రయత్నాలు పూర్తిగా విఫలమయ్యాయి నేషనల్ స్టేడియంలో జరుగుతున్న ఈ క్రికెట్ మాచ్‌ను కేంద్ర సమాచార మంత్రిత్వశాఖ నిర్వహించింది

భోజన విరామ సమయంలో త్రోసుకు వస్తున్న అభిమానులను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జి చేయవలసి వచ్చింది ఒకానొక దశలో చుట్టుముట్టి వేయబడిన ధర్మేంద్రను పోలీసులు రక్షించారు

30మంది బొంబాయి కారులు30 000మంది ప్రేక్షకులను ఉర్రూత లూగించారు రెండు టీములకు రాజ్ కపూర్, దిలీప్‌కుమార్‌లు నాయకత్వం వహించారు

సి ఐ సి గ్యాలరీలో చూడడానికి వచ్చిన వారిలో ప్రధాని శ్రీమతిగాంధీ,గవర్నర్ అధ్యక్షులు అర్జున్ సింగ్ తదితరులు కూడా ఉన్నారు

ప్రధాన మంత్రి సంక్షేమ నిధికి జరిగిన యీ మాచ్‌వల్ల మొత్తం రూ 3 లక్షలు వసూలయింది దీనిలో టికెట్లమూలకంగా వచ్చిన రూ 60 000 కాక రాజ్‌కపూర్ రు 1 లక్ష బి ఎస్ జోహార్ రు 10 000 ధర్మేంద్ర రూ 10 000, సర్మిలాఠాగూర్, వినోద్‌లు యిచ్చిన వ్యక్తిగత మొత్తాలు కూడా ఉన్నాయి

జబ్బు స్థితిలో వున్న మావో

లండన్, అక్టోబరు 13

చైనా నాయకుడు మావోకు గత నెల తీవ్రంగా జబ్బు చేసిందనీ దీనితో ఆయన రాజకీయజీవితం అవరణలో తరమదకకు చేరుకున్నట్లేనని లండన్ డైలీ టెలిగ్రాఫ్ తెలియజేసింది

చైనా నాయకులతో సంబంధాలున్నవి పాశ్చాత్య దేశాల వ్యాపారస్తులు మావోకు జబ్బు వార్తలను బ్రిటన్‌కు తీసుకువచ్చినట్లు కమ్యూనిస్టు ఎపైన్స విలేకరి రిపోర్టులో తెలిపారు

మావో తర్వాత నాయకత్వానికి మావో భార్య చియాంగ్ చింగ్‌కు ప్రధాని చౌఎన్ లైకి మధ్య సంఘర్షణ జరుగుతున్నట్లు కూడా ఆ రిపోర్టు తెలిపింది. చియాంగ్‌చింగ్ యిటీవల తన అనుయాయులను వ్యాధి గ్రస్తులైన భర్తచుట్టూ వుండేటట్లుచేసి, ఆయనతో చౌఎన్‌లై మాట్లాడేందుకే అవకాశం లేకుండాచేస్తూ వచ్చిందని డైలీ టెలిగ్రాఫ్ తెలిపింది

కొన్ని సంవత్సరాలుగా మావో ఆరోగ్యం దెబ్బతింటూవచ్చింది

విదేశీ వ్రతినిధులతో కలిసి తీయించుకున్న ఫొటోలలో కూడా ఆయన ఆరోగ్యం దెబ్బతిని పోయినట్లు స్పష్టంగానే కనబడుతోంది.

కొన్ని సంవత్సరాలుగా ఆయన బహిరంగ సభలలో పాల్గొనటంలేదు

ప్రస్తుతం ఆయన దక్షిణ చైనాలో ఎక్కడో వున్నారు వివిధ అంశాలను గురించి చిన తన అభిప్రాయం చెప్పగల స్థితిలో కూడా మావో లేడని ఆ పత్రిక తెలిపింది

కల్లు కల్తీచేసిన నేరానికి శిక్ష

ఖమ్మం, అక్టోబరు 3

గత సంవత్సరం అక్టోబరు ఒకటవ తేదీ నాడు ఖమ్మంలో కల్లులో కల్తీ చేసి విక్రయించినందున ప్రాణినవాడు అనేకమంది ఆస్పత్రికి వెళ్ళి చికిత్స పొందారు వారిలో శ్రీ తురక భాస్కరరావుఅనే యువకుడు మరణించాడు అనాడువిక్రయించినకల్లునమ్యాంపిల్ తీసి కెమికల్ పరీక్షకు పంపగా దానిలో విషంలాంటి పదార్థం కల్తీ వున్నట్లుగా తేలిన పరితంగా యిచ్చిన కల్లు కాంట్రాక్టరు అయిన జయంతిలాల్ గోయల్ కంపెనీకి చెందిన మేనేజరు శ్రీ రమేశ్ శర్మపై పోలీసులు కేసు నమోదుచేశారు.

యితనికి రెండు సంవత్సరాల శిక్ష విధిస్తూ యీనెల 3వ తేదీనాడు ఖమ్మం సబ్‌కోర్టు తీర్పు చెప్పింది

రించాము అని ఆయనన్నారు

ప్రజా నాట్యమండలికి జిల్లా, తాలూకా స్థాయిలో శాఖలున్నప్పటికి భావ సారూప్యత గల ఇతర సంఘాలను కూడా అనుబంధించుకోవాలని విశాల ప్రాతిపదికపై ప్రజా నాట్యమండలిని నెలకొల్పాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు

శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 12 జిల్లాలలో ప్రజా నాట్యమండలి కమిటీలను ఎన్నుటు చేయటం జరిగిందని ఈ12 జిల్లాలనుండి 500మందికి పైగా కళాకారులు వివిధ జానపద ఆదునిక కళారూపాలను సాంస్కృతికోత్సవాల సందర్భంగా ప్రదర్శించారని తెలియచేశారు

ప్రజా నాట్యమండలికి 150 అనుబంధ శాఖలున్నవని, 100 శాఖలనుంచి 400 మంది ప్రతినిధులు మహాసభలో పాల్గొన్నారని అన్నారు

ఆనాటి ప్రజానాట్యమండలిలోని ప్రముఖులను గౌరవించాము మహాసభల ముగింపు సందర్భంగా వివిధ కళారూపాలతో జరిగిన ప్రదర్శన అందులో మద్రాసు నుంచి వచ్చిన అభిమానులుకూడా పాలొనటంమమ్మల్ని ఉత్తేజ పరచిందని ఆయనన్నారు

ఇంద్రకీలాద్రిపరిసర్యల్లో

"ఎవరు ఎవరికోసం"

కళ కళకోసమా? ప్రజల కోసమా? ఈ ప్రశ్న చాలాకాలంగా చాలామందిని వేధిస్తున్నదే అయినా ఒక్కొక్కసారి ఈనిరంతర తర్క అంతా పెద్ద సర్కస్ షీట్‌లా తోస్తుంది వింతగా విడ్డూరంగా కూడా వుంటుంది వంట వంటకోసమా తినేవారికోసమా లేదా చేసేవారికోసమా అన్నట్లే ఉంటుంది తినేవారు చేసేవారు ఎవరైనా వంట వంటకోసం మటుకు కాదనేది అందరూ అంగీకరించడానికి పెద్దగా అభ్యంతరంవుండదు ఇదేదో తీవ్ర కళా సిద్ధాంతాల సమస్యగా మనకి తేలికచేస్తూ తెచ్చిన చిరిపోలిక అనుకనేసునుమా! అన్నట్లు మన ప్రాచీనులు వంటశాస్త్రాన్ని గురించుపొందిన షడుపష్టి కళల్లో చేర్చిన తర్వాత పై సంజాయిషీ అనవసరమేనేమో!

కళలకు సంఘం ఆలంబనం, ప్రజలు భూమిక వీరగాథలు శృంగార కావ్యాలు ఏవైనా ఆ ప్రజల్లోవున్న ముడి సరుకు అయిన భావనకు నగిషీలు చెక్కిన శిల్ప రూపాలే కాను ఈ వాస్తవాన్ని ఒప్పుకోకపోయినా రచయిత కళాకారుడు సృష్టించే ప్రతిరూపానికి ఈ ప్రాతిపదిక వుండకపోదు లోకములో మనకేమి లోలోక్షిరాపోదము అన్నఆత్మాశ్రయవాదభావకవులు చివరికి ఎక్కడో లౌకిక వాస్తవికతతో రాజీపడి దిగినాక తప్పలేదు ఇక ప్రయోజనమా వారివారి సామాజికదృక్పథాలేమైనా తమకళా రూపాలకు అసలు ప్రయోజనం అంటూ ఏదీ లేదని ఎవరూ, సీరియస్‌గా చెప్పినట్లు లేదు సంఘాన్ని ముందుకు తీసుకుపోవాలనే ప్రయోజనంతో కళా సృష్టి చేసినట్లుగానే వెనక్కు తోసికొనిపోవాలనో కసిసంవున్న వో ఉవుందాలనో కోరేవారు చేసేవి కూడా ఒక ప్రయోజనంతో అన్నట్లే కాకపోతే ఎవరి ప్రయోజనం అన్నదే ఆయా కళాకారుల సాధారణ సామాజిక దృక్పథాన్నిబట్టి వుంటుంది మా కనలు దృక్పథం అంటూ లేదనే వారిదికూడా ఒక దృక్పథమే

ఏదోఒక పనకు వుందింది తజ్జనితమైన భావనకొక రూపమిచ్చే రచయిత కళాకారుడు తన కృషి వలితమైన ఆ పూర్వరంగం నుండి పూర్తిగా విడివడి వుండటం సాధ్యమా? ఒకవేళ అవుననుకున్నా అది సహజమా? ఈ వారం మన పట్టణంలో జరిగిన రాష్ట్రీ ప్రజా నాట్యమండలి సాంస్కృతికోత్సవాల సందర్భంగా తర్పల్లో పై అంశాలన్నీ మరోసారి ప్రస్తావించబడ్డాయి ప్రజలకు వారి జీవితాలకంకితమైన ప్రజా నాట్యమండలి పునరుద్ధరణ సందర్భంగా ఈ తర్క తిరిగి రావడం సహజమే

ప్రస్తుతం మన రాష్ట్రంలో పౌరాణిక నాటక సమాజాలు వందలు కళాకారులు వేల సంఖ్యల్లో వున్నారనేది ఈ రోజులుగా తృప్తపడింది. విశాఖ ప్రతినిధి మాట్లాడుతూ వారి పట్టణంలో 100 కి పైగా సమాజాలున్నాయన్నారు మరి కోస్తావట్టణాలలో తక్కువేమీ వుండవు

ఈ ఉత్సవాలలో ప్రదర్శింపబడిన నాటకాలు, బుర్రకథ జముకులకథ యితర కళారూపాల్లో పాల్గొన్నవారి సంఖ్య 400 కి పైగా వుందంటే అత్యుక్తి కాదు

అందుకే ఒక నిర్దిష్ట ప్రయోజనం కార్యక్రమం వున

శ్రీ డాంగేకు అభినందనలు

విజయవాడ అక్టోబర్ 14

శ్రీ డాంగే 75వ జన్మదినోత్సవ సందర్భంగా రాష్ట్రంలోని వేరు ప్రాంతాలలో సభలు జరిపి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు పంపిన వార్తలు ఎలాలాంధ్ర కార్యాలయానికి అందుతున్నాయి

ఒంగోలు పట్టణ క్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యాన శ్రీ డాంగే జన్మదినోత్సవం జరిగింది సభకు కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ కె సుబ్బారావు అధ్యక్షత వహించారు శ్రీ కరవది వెంకటేశ్వర్లు శ్రీ పెడవల్లి శ్రీరాములు ప్రసంగించారు శ్రీ గంగిశెట్టి కోటయ్య ప్రవేశ పెట్టిన అభినందన తీర్మానాన్ని సభ ఆమోదించింది

త్రోవగుంటలో

త్రోవగుంటలో జరిగిన జన్మదినోత్సవ సభలో శ్రీయుతులు ఎ సుబ్బారావు పోడపాటి లక్ష్మయ్య నల్లూరి వెంకటేశ్వర్లు (జానియర్), పెడవల్లి శ్రీరాములు ప్రసంగించారు

ఆలమూరు

తూర్పు గోదావరిజిల్లా ఆలమూరులో శ్రీ డాంగే 75 వ జన్మదినోత్సవంనాడు పళాకాయిమ్మడగ అభినందనసభ శ్రీ టి జానకిరామయ్య అధ్యక్షతన జరిగాయి జాలూకా కమ్యూనిస్టు సమితి పక్షాన శ్రీ కె వి వి సూర్యనారాయణమూర్తి, శ్రీయుతులు కారపాటి సూర్యనారాయణమూర్తి, తల్లా వెంకటరావు, కె సుబ్బారావులు మాట్లాడారు

చింతలూరు

చింతలూరు వెంకటేశ్వరి ఆయుర్వేద నిలయం వర్కర్స్ యూనియన్ వారు అభినందన ఏర్పాటు చేశారు శ్రీ కె వి వి. సూర్యనారాయణమూర్తి ప్రసంగించారు.

కొత్తగూడెంలో

కొత్తగూడెంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, పట్టణ యువజన విద్యార్థి సమాఖ్యలు, కమ్యూనిస్టుపార్టీల ఆధ్వర్యాన శ్రీ డాంగే 75 వ జన్మదినోత్సవం జరిగింది

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ యం కొమరయ్య అధ్యక్షత వహించారు సభలో శ్రీయుతులు వి రాజేశ్వరరావు యం కొమరయ్యలు మాట్లాడారు సమావేశం శ్రీ డాంగేకు శుభాకాంక్షలు తెలిపింది

రాయచోటిలో

రాయచోటిలో జాలూకా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన శ్రీ డాంగేజన్మదినోత్సవం జరిగింది. సమావేశం శ్రీ డాంగేకు అభినందనలు తెలిపింది.

పామర్రులో

కృష్ణాజిల్లా పామర్రులో గ్రామ కమ్యూనిస్టుశాఖ ఆధ్వర్యాన శ్రీ డాంగే జన్మదినోత్సవసభ జరిగింది. సభలో శ్రీయుతులు పుంగం అంజిరెడ్డి గుత్తికొండ విజయసారథి లక్ష్మిశెట్టి ఈశ్వరరావులు ప్రసంగించారు

శ్రీ వతిపిశెట్యయ్య అధ్యక్షత వహించారు

అనంతపురంలో

అనంతపురంలో లలితకళా పరిషత్తు హాలులో జరిగిన శ్రీ డాంగే జన్మదినోత్సవ సభకు కార్మికవర్గం అభినందనసభ శ్రీ టి జానకిరామయ్య అధ్యక్షతన జరిగాయి జాలూకా కమ్యూనిస్టు సమితి పక్షాన శ్రీ కె వి వి సూర్యనారాయణమూర్తి, శ్రీయుతులు కారపాటి సూర్యనారాయణమూర్తి, తల్లా వెంకటరావు, కె సుబ్బారావులు మాట్లాడారు

చింతలూరు

చింతలూరు వెంకటేశ్వరి ఆయుర్వేద నిలయం వర్కర్స్ యూనియన్ వారు అభినందన ఏర్పాటు చేశారు శ్రీ కె వి. సూర్యనారాయణమూర్తి ప్రసంగించారు.

కొత్తగూడెంలో

కొత్తగూడెంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, పట్టణ యువజన విద్యార్థి సమాఖ్యలు, కమ్యూనిస్టుపార్టీల ఆధ్వర్యాన శ్రీ డాంగే 75 వ జన్మదినోత్సవం జరిగింది

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ యం కొమరయ్య అధ్యక్షత వహించారు సభలో శ్రీయుతులు వి రాజేశ్వరరావు యం కొమరయ్యలు మాట్లాడారు సమావేశం శ్రీ డాంగేకు శుభాకాంక్షలు తెలిపింది

రాయచోటిలో

రాయచోటిలో జాలూకా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన శ్రీ డాంగేజన్మదినోత్సవం జరిగింది. సమావేశం శ్రీ డాంగేకు అభినందనలు తెలిపింది.

పామర్రులో

కృష్ణాజిల్లా పామర్రులో గ్రామ కమ్యూనిస్టుశాఖ ఆధ్వర్యాన శ్రీ డాంగే జన్మదినోత్సవసభ జరిగింది. సభలో శ్రీయుతులు పుంగం అంజిరెడ్డి గుత్తికొండ విజయసారథి లక్ష్మిశెట్టి ఈశ్వరరావులు ప్రసంగించారు

శ్రీ వతిపిశెట్యయ్య అధ్యక్షత వహించారు

అనంతపురంలో

అనంతపురంలో లలితకళా పరిషత్తు హాలులో శ్రీ డాంగే జన్మదినోత్సవ సభకు కార్మికవర్గం అభినందనసభ శ్రీ టి జానకిరామయ్య అధ్యక్షతన జరిగాయి జాలూకా కమ్యూనిస్టు సమితి పక్షాన శ్రీ కె వి వి సూర్యనారాయణమూర్తి, శ్రీయుతులు కారపాటి సూర్యనారాయణమూర్తి, తల్లా వెంకటరావు, కె సుబ్బారావులు మాట్లాడారు

చింతలూరు

చింతలూరు వెంకటేశ్వరి ఆయుర్వేద నిలయం వర్కర్స్ యూనియన్ వారు అభినందన ఏర్పాటు చేశారు శ్రీ కె వి. సూర్యనారాయణమూర్తి ప్రసంగించారు.

కొత్తగూడెంలో

కొత్తగూడెంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, పట్టణ యువజన విద్యార్థి సమాఖ్యలు, కమ్యూనిస్టుపార్టీల ఆధ్వర్యాన శ్రీ డాంగే 75 వ జన్మదినోత్సవం జరిగింది

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ యం కొమరయ్య అధ్యక్షత వహించారు సభలో శ్రీయుతులు వి రాజేశ్వరరావు యం కొమరయ్యలు మాట్లాడారు సమావేశం శ్రీ డాంగేకు శుభాకాంక్షలు తెలిపింది

రాయచోటిలో

రాయచోటిలో జాలూకా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన శ్రీ డాంగేజన్మదినోత్సవం జరిగింది. సమావేశం శ్రీ డాంగేకు అభినందనలు తెలిపింది.

పామర్రులో

కృష్ణాజిల్లా పామర్రులో గ్రామ కమ్యూనిస్టుశాఖ ఆధ్వర్యాన శ్రీ డాంగే జన్మదినోత్సవసభ జరిగింది. సభలో శ్రీయుతులు పుంగం అంజిరెడ్డి గుత్తికొండ విజయసారథి లక్ష్మిశెట్టి ఈశ్వరరావులు ప్రసంగించారు

శ్రీ వతిపిశెట్యయ్య అధ్యక్షత వహించారు

అనంతపురంలో

అనంతపురంలో లలితకళా పరిషత్తు హాలులో శ్రీ డాంగే జన్మదినోత్సవ సభకు కార్మికవర్గం అభినందనసభ శ్రీ టి జానకిరామయ్య అధ్యక్షతన జరిగాయి జాలూకా కమ్యూనిస్టు సమితి పక్షాన శ్రీ కె వి వి సూర్యనారాయణమూర్తి, శ్రీయుతులు కారపాటి సూర్యనారాయణమూర్తి, తల్లా వెంకటరావు, కె సుబ్బారావులు మాట్లాడారు

చింతలూరు

చింతలూరు వెంకటేశ్వరి ఆయుర్వేద నిలయం వర్కర్స్ యూనియన్ వారు అభినందన ఏర్పాటు చేశారు శ్రీ కె వి. సూర్యనారాయణమూర్తి ప్రసంగించారు.

కొత్త యూనివర్శిటీలకు గ్రాంట్లపై ఆంక్షలు

కేంద్ర మంత్రిత్వ శాఖ ఉత్తరువు

న్యూఢిల్లీ అక్టోబరు 13

యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ గట్టిగా సిఫారసు చేస్తేతప్ప కొత్త యూనివర్శిటీలకు గ్రాంట్లు మంజూరును రద్దు చేస్తూ కేంద్ర విద్యామంత్రిత్వశాఖ నేడొక ఉత్తరువు జారీచేసింది

కొత్తయూనివర్శిటీలు ఉన్నప్రాంతంలో ఉన్నత విద్యా సౌకర్యాలు చాలా తక్కువగా ఉన్నాయనో యూనివర్శిటీచే కొన్నిప్రత్యేక మాతనకార్యక్రమాలు నిర్వహించబడుతున్నవనో,యు జి సి సిఫార్సు చే స్తేతప్పకొత్త యూనివర్శిటీలకు గ్రాంట్లుమంజూరు చేయరు

యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ చట్టం (1956) మేరకు ఉత్తరువు జారీచేశారు

వ్యవసాయ విశ్వవిద్యాలయాలు తప్ప 1972 తర్వాత ఏర్పాటైన అన్ని కొత్త యూనివర్శిటీలకు ఈ ఉత్తరువు వర్తిస్తుంది

అంతేకాక కొత్త యూనివర్శిటీ కేవలం అనుబంధ యూనివర్శిటీయేకాక బోధన పరిశోధన సౌకర్యాలున్న మల్టీఫేకల్టీ (బహుళ విద్యాలయాలు) యూనివర్శిటీఅనో ఈ యూనివర్శిటీలో విద్యార్థులకు ఆరోగ్య విభాగ వంటివి సౌకర్యాలున్నాయనో భవనాలు వసతిగృహాలు, గ్రంథాలయాలు

బోనస్ కమిటీ సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 13

బోనస్ చెల్లింపుకొరకు ఆదనపు నిధిని అందజేసేముందు బడ్జెట్ గ్రాంటులద్వారా పంచిన నగదు నమ్మిడీలను మాత్రమే మొత్తం లాభాలనుండి తీసివేయాలని బోనస్ సమీక్షసంఘంలోని అత్యధికులు అభిప్రాయపడ్డారు

దీని కొనసాగితే బోనస్ సూత్రం రెండవ షెడ్యూలులోని 6 (బి) కి సవరించాలని వారు సూచించారు అదనపు నిధిని అందజేసేముందు

బియ్యం కోటా హెచ్చింపుకు విజ్ఞప్తి

విశాఖపట్నం అక్టోబరు 14

చౌక డిపోలద్వారా బి పి కార్డుల కిచ్చే బియ్యం కోటాను పెంచాలని కోరుతూ విశాఖ వినిమయదారుల మండలి తరపున అధ్యక్షులు ప్రొఫెసర్ జి పార్థసారథి కార్యదర్శి శ్రీ పి వసంతకుమార్‌లు నిన్న ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు

గత 13 నెలల కాలంలో ముతకబియ్యం ధర 40 శాతం మధ్య మేలురకం బియ్యం ధర 55 శాతం పెరిగిందని మెమొరాండంలో తెలిపారు

పట్టణాలలో మధ్యతరగతి ఉద్యోగులు ఇంకా సౌకర్యాలు కావాలని కోరుతున్నారని, గ్రామాలలో పరిస్థితి చాల అధ్వాన్నంగా వున్నదని ముఖ్యమంత్రి చెప్పారు

ఇతర రాష్ట్రాలలో బియ్యం దాలా హెచ్చు ధరకు అమ్ముతున్నారని అక్కడ పరిస్థితితో పోల్చితే విశాఖ ప్రజల పరిస్థితి చాల వరకు మెరుగని అన్నారు ప్రతి నెలా విశాఖ పట్టణానికి రెండు వేల టన్నుల బియ్యం విడుదల చేయటం జరుగుతుందన్నారు.

తంతితపాలశాఖ

హైదరాబాదులోని సైఫాబాదువద్ద వున్న T E బిల్డింగులోని 6 వ అంతస్తులో (1) ఇరుకు రూములో (2) ఆటోమాన్యువల్ రూములో పాల్పు పీరింగు మరియు కాల్ పేనలింగ్ ఏర్పాటుచేయుటకు పీలువేసిన టెండర్ రేటు పెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సివిల్ డివిజన్, (పి & టి) హౌస్ నెం 3-4-847 బరకత్‌పుర హైదరాబాదు 500027 - (ఎ పి) వారికి 21-10-74 న పా॥ 3 గంటల వరకు తీసుకొనబడి అదే రోజు పా॥ 3 30 గంటలకు తెరువబడును. ఎన్టి మేపను మొత్తం (1) రు 70,190 (2) రు 33 280 మరకటు పెండరు పారములు కొరకు 5 రు చొప్పున (చెల్లుబాటుతో కలుపుకుని) చెల్లించి 20-10 74 వరకు అన్ని పని రోజులలోను ఒరిజినల్ కరెంట్ ఇన్ కంటాక్ట్ సర్టిఫికెట్ మరియు ఎన్‌లిస్టుమెంటు ప్రూవు దాఖలు చేసి పొందవచ్చును వివరాలకు 9 10 74 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి

davp 710(508)/74

ప్రభుత్వప్రజావ్యతిరేక విధానాలకు ప్రజాతంత్రశక్తుల ఐక్యప్రతిఘటన

హైద్రాబాద్‌జిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభలో శ్రీ నల్లమలగిరిప్రసాద్ ఉద్బోధ

హైదరాబాద్ అక్టోబరు 12

దామవక్ష ప్రజాతంత్ర శక్తులను కలుపుకుని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యపోరాటాలు జరపాలని రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకులు నల్లమల గిరిప్రసాద్ హైదరాబాద్ జిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభను ప్రారంభిస్తూ పిలుపిచ్చారు

జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను ప్రజల నిత్యజీవిత సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ దేశవ్యాపితంగా నిర్వహిస్తున్న పోరాటాలను వ్రస్తావిస్తూ మితవాద అభివృద్ధి నిరోధక శక్తులను వెనక్కు కొట్టవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యాలయ ఆవరణలో హైద్రాబాద్ జిల్లా కమ్యూనిస్టు పార్టీ ప్రథమ మహాసభ ఐదు రోజుల 9 వ తేదీన జరిగింది

మహాసభ ప్రారంభంలో తెలంగాణా సాయుధపోరాటయోధులు శ్రీరామనారాయణ రెడ్డి అరుణపతాకాన్ని ఎగురవేశారు ఈ సందర్భంగా శ్రీ నారాయణరెడ్డి ప్రసంగిస్తూ హైద్రాబాద్ జిలాలో ప్రజా సంఘాలను పటిష్టంచేసి రోజువారి సమస్యల పరిష్కారానికి రాజకీయ ఆర్థిక సామాజిక మార్పులపై కమ్యూనిస్టుపార్టీ కృషిజేయడాన్ని ప్రశంసించారు

తర్వాత ప్రారంభమైన మహాసభ నిర్వహణకు అధ్యక్షవర్గంగా శ్రీయుతులు షేక్ అహమద్ జాకంరెడ్డి కర్మారెడ్డిలు వ్యవహరించారు

మహాసభలో రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ కె యల్ మహేంద్ర పండేశ మిస్తూ పార్టీ నిర్మాణాన్ని బలమైనదిగా నిర్మించుకునేందుకు రాజకీయ ప్రచారంతో పాటు కార్యకర్తలు ప్రజలతో కలసిపోయే పనిచేయటంలో చొరవతీసుకోవాలని పిలుపిచ్చారు

భూస్వామ్య పెత్తందార్ల అమానుష చర్యలను ఎదుర్కొనాలని ప్రజల జీవన పరిస్థితుల మార్పుకై గట్టిగా కృషి చేయాలని కోరారు

రాజోలుతాలూకా

తూర్పు గోదావరిజిల్లా రాజోలు తాలూకా కమ్యూనిస్టు మహాసభ సెప్టెంబరు 27, 28 తేదీలతో కాట్రేనిపాడు గ్రామంలో జరిగింది.

సభ ప్రారంభానికి ముందు తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ॥ శ్రీ॥ బోడపాటి నరసింహారావు శీలావిగ్రహం వద్ద గ్రామ కమ్యూనిస్టులాల కార్యదర్శి శ్రీ సూరిపెట్టి ధర్మారావు ఎర్రజెండా ఎగుర వేశారు

శ్రీయుతులు దేవ ముసలయ్య పిల్లి గంగయ్య శెట్టి కడలి నారాయణగార్లు సభా నిర్వహణకు అధ్యక్షవర్గంగా ఎన్నిక అయ్యారు

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ జాతీయ అంతర్జాతీయ రాజకీయాలపై సుదీర్ఘమైన నివేదిక నిచ్చారు

కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఇ దేవదానం తాలూకా సమితి నివేదికను ప్రవేశపెట్టారు నివేదికపై జరిగినచర్చలో శ్రీయుతులు కలిసిన మోహనరావు కనుమ శ్రీరాములు, చింతా అప్పయ్య బత్తుల రత్నం, సూరిశెట్టి సీతారామస్వామి భూపతి వెంకటనర్సయ్య దొండపాటి వెంకటస్వామి గింటా సంవరరాము నలి సుబ్బారాయుడు, బోనం సూర్యారావు పాల్గొన్నారు

తాలూకాలో ప్రజాసంఘాలను పార్టీని బలపర్చాలని పార్టీ నిధికి నిధులు వసూలు చేయాలని, వరికోతలు కోయించాలని, కోతలలో కూలిరేట్లు హెచ్చింపుకై పని చేయాలని సభలో నిర్ణయాలు చేయబడ్డాయి

సభా ప్రారంభంలో కామ్రేడ్స్ బోడిపాటి నరసింహారావు, ఇంకేటి వెంకటరత్నం, మద్దుకూరిచంద్రశేఖరరావులమృతికి సంతాపం తెలుపుతూ తీర్మానించారు

25 మందితో మాతన తాలూకా కమ్యూనిస్టు సమితిని ఎన్నుకొన్నారు

శ్రీయుతులు దంతులూరి జగన్నాథరావు తాలూకా కమ్యూనిస్టు సమితికి తిరిగి కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు శ్రీ దేవ ముసలయ్య సహాయ కార్యదర్శిగాను గల 9 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

కాట్రేనిపాడు గ్రామ శాఖ మహాసభకు ఫిర్యాదులు చేసింది శ్రీ యుతులండి పాపారావు వందన సమర్పణతో సభ ముగిసింది.

చీపురుపల్లితాలూకా

శ్రీకాకుళం జిల్లా చీపురుపల్లి తాలూకాను వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించి సహాయ చర్యలను చేపట్టాలని ఈనెల 3 వ తేదీన జరిగిన తాలూకాపార్టీ మహాసభ డిమాండు చేసింది

చీపురుపల్లిలో జరిగిన ఈ మహాసభకు వివిధ తాలూకాలనుండి 60 మంది ప్రతినిధులు హాజరయ్యారు మహాసభకు శ్రీ నంది సూర్యనారాయణ అధ్యక్షత వహించారు మహాసభలో జిల్లాపార్టీ కార్యదర్శి శ్రీ అప్పాయినాయుడు రాజకీయ పరిస్థితులను వివరించారు తాలూకా పార్టీ కార్యదర్శి ప్రవేశపెట్టిన నివేదికను చర్చ అనంతరం ఆమోదించారు

వివిధ ప్రజా సమస్యలపై మహాసభ తీర్మానాలను ఆమోదించింది

తాలూకా పార్టీ కార్యదర్శిగా శ్రీ ఉప్పి శెట్టి రామస్వామి మరో 12 మంది కమిటీ సభ్యులను మహాసభ ఎన్నుకున్నది

మహాసభ అనంతరం జరిగిన ఊరేగింపు సందర్భంగా 200 మంది తాలూకాసీసుకు వెళ్ళి ఆహార సమస్యపై ప్రజలుఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి మెమొరాండం సమర్పించటం జరిగింది.

తర్వాత సా॥ 5 గం॥ లకు బహిరంగ సభ జరుపబడింది సభకు శ్రీ పీరక సత్యలింగం (లాలీరు సర్పంచ్) అధ్యక్షత వహించారు శ్రీ బాణాల లక్ష్మీనారాయణ తీర్మానాలను వివరించారు శ్రీ అప్పాయినాయుడు మాట్లాడారు

గ్రామంలోని కొండరు ప్రముఖులు తాలూకా కేంద్రంలో ఆహార సమస్యపై సదస్సు జరపాలని సూచించారు వారుగూడా కమ్యూనిస్టుపార్టీ కార్యకలాపాలతో సహకరిస్తామని ఉత్సాహం చూపారు

డి ఆర్ ఓ వద్దకు రాయబారం

జిల్లా రెవిన్యూ ఆఫీసరు చీపురుపల్లిలో మకాంవేసిన సందర్భంలో తాలూకాపార్టీ మహాసభ నిర్ణయానుగుణ్యం శ్రీ అప్పాయినాయుడు నాయకత్వాన రాయబారంవెళ్ళి తాలూకాలోని ఆహార పరిస్థితులను వివరించారు అంతా విన్న మీద ట మేజరు వందాయతీల్లోని "ఏ క్లాసు కార్డులకు ఇంతవరకు యిస్తున్న నెలకి 6 కిలోలు బియ్యాన్ని ఈ నెలలో 12 కేజీలకు పెంచారు

ఎల్లెటూళ్ళలో కూడా హరిజనులతోసహా, మొత్తం వ్యవసాయ కార్మికులకు తాము కోరినవారికి పేర బియ్యం పన్నయి చేయబడునన్నారు.

గత నెల వరకూ తాలూకా సుమారు వెయ్యి క్వింటాళ్ళు బియ్యం వచ్చేయి ఆ కోటాను ఇప్పుడు 1500 క్వింటాళ్ళకు పెంచారు

ఎంపకంలోగల రోపాలగూర్చి తాలూకా తహసీల్దారును హెచ్చరించారు మొత్తం బహిరంగసభ ఊరేగింపు, డి ఆర్ ఓ వద్దకు జరిపిన రాయబారం అందుపై వచ్చిన వలితాలతో కమ్యూనిస్టుపార్టీవల్ల జనంలో మంచి అదరాభిమానాలు లభించాయి

నర్సాపురంతాలూకా

బంజరు భూములను వెంటనే పెదలకు పంచాలని ఎత్తిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ డిమాండ్ చేసింది

మహాసభ కొమ్ముచిక్కాలలో సెప్టెంబర్ 28 29 తేదీలలో జరిగింది మహాసభ ప్రారంభానికిముందు శ్రీ సూర్యనారాయణ రాజు జండా ఎగురవేశారు

మహాసభ అధ్యక్షవర్గంగా శ్రీ తుంపని సత్యనారాయణ శ్రీ యస్ల కృష్ణమూర్తి శ్రీమతి పాలపరి జయమ్మ గారలు వ్యవహరించారు

తొలుత మృత వీరులకు సంతాపం తెలుపుతూ 2 నిముషాల పాటు ప్రతినిధులు మౌనం పాటించారు

వివిధ గ్రామాల నుండి ప్రతినిధులు పౌరార్థ ప్రతినిధులు మొత్తం 84 మంది హాజరయ్యారు

గత మూడు సంవత్సరాల తాలూకా పార్టీ కార్యకలాపాల నిర్మాణ రిపోర్టు శ్రీ నెక్కంటి సుబ్బారావు మహాసభలో ప్రవేశ పెట్టి వివరించారు

దీనిపై జరిగిన చర్చలో మొత్తం 21 మంది పాల్గొని అనేక మార్పులు చేశారు నిర్మాణ పరమైన మార్పులతో రిపోర్టు ఆమోదింపబడింది

కాడేపల్లిగూడెం తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయకార్యదర్శి శ్రీ కాళ్ళ చంద్రరావుకు యీ సభకు హాజరై వందేళం యిచ్చారు

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు కానన సభ్యులు అయిన శ్రీ వంకా సత్యనారాయణ రాజకీయ రిపోర్టు యిచ్చారు తాలూకా పార్టీ కార్యకర్తలు నిర్మాణ రాజకీయ సిద్ధాంత స్థాయిని పెంచుకోవలసిన అవశ్యకతను జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ మన్యం వివరించారు

21 మందిని జిల్లా మహాసభకు ప్రతినిధులుగాను 14 గురిని మాతన తాలూకా సమితి సభ్యులుగాను ఎన్నుకోబడ్డారు మరొకర్ని కోఆప్టు చేసుకొనుటకు నిర్ణయించారు

వేముల దీవికి చెందిన 1800 యకరాల కంపెనీ భూమిని వెంటనే చెందిన డిపారెస్టుకాలనిన వందలాదియకరాల అడవి బంజరు భూమిని స్థానికపేదలకు పంచాలని ఎవ్వరికి అభ్యంతరం లేని విధంగా పుంతలు చెరువులుగా పేర్కొనబడిన స్థలాల్లో ఇళ్ళు వేసుకొన్న పిడుపేదలకు పట్టాలు ఇవ్వాలని చౌక డిపోలు శాశ్వతం చేసి నిత్యవసర వస్తువులను కూడా అమ్మింపాలని జేనేత హైస్కూలీలకు ఇచ్చే ఆర్థిక సహాయం పెంచాలని రిటేలు బకాయి సొమ్ము ఆలస్యం కాకుండా చెల్లింపాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు ఆమోదింపబడ్డాయి

తాలూకాలో 150 మందికి ప్రజాసేవాదళ్ శిక్షణ ఇవ్వడానికి కార్యక్రమం తీసుకోబడింది

బహిరంగసభ

మహాసభ ముగింపు సందర్భంగా 29 వ తేదీ రాత్రి గుంటూరు కొండ్రాజుగారి అధ్యక్షతను పెద్ద బహిరంగసభ జరిగింది.

శ్రీ వంకా సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలోని అతివాద మితవాద మతవాద శక్తులు వివిన్నప్పర విధానాల ద్వారా ప్రజా ఉద్యమాలను పెడమార్గం పట్టిస్తున్న వన్నాగాలను ఎదుర్కొనాలని దామవక్ష ప్రజాతంత్ర శక్తులను కాంగ్రెసులోని ప్రగతిశీలవాదులను ఐక్యపర్చి ప్రభుత్వ మితవాద ఆర్థిక విధానాలను త్రిప్పికొట్టాలని వివరించారు

దొంగ విత్తనాలకు బ్లాక్ మార్కెట్టుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టి చేపట్టిన పోరాటాన్ని వివరించి మార్క్సిస్టుపార్టీకూడా ప్రజా సమస్యలపై ఉద్యమించి కల్పిరావాలని విజ్ఞప్తిచేస్తూ శ్రీ మన్యం మాట్లాడారు

శ్రీనెక్కంటి సుబ్బారావు మహాసభ దిగ్విజయంగా జరగడానికి తోడ్పడిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు

అసిఫాబాద్ తాలూకా మహాసభ

ఆదిలాబాద్‌జిల్లా అసిఫాబాద్ తాలూకాలో ఏర్పడిన ఆనావృష్టి పరిస్థితులదృష్ట్యా కరువు ప్రాంతంగా ప్రకటించి సహాయ చర్యలు చేపట్టాలని తాలూకా కమ్యూనిస్టుపార్టీ 8 వ మహాసభ డిమాండ్ చేసింది

మహాసభ గురజాల గ్రామంలో ఈ నెల 2 వ తేదీన జరిగింది మహాసభ వందనంగా జిల్లా పార్టీ నాయకులు శ్రీ కె కుమారస్వామి ఎర్రజండాను ఎగురవేశారు మహాసభకు శ్రీయుతులు పెంజయ్య, వంగ మల్లయ్య అధ్యక్షత వహించారు

సభ ప్రారంభంలో మృతవీరుల సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు

తర్వాత జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి గంగారాం జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై రిపోర్టు యిచ్చారు

జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు బి నాలయ్య, కుమారస్వామి యువజన నాయకులు శ్రీ జి మల్లేశులు మహాసభలో పండే తాలిచ్చారు కార్యదర్శి శ్రీ పి నర్సయ్య ప్రవేశపెట్టిన నివేదికను మహాసభ ఉర్విలించి ఆమోదించిన అనంతరం యీ క్రింది తీర్మానాలను ఆమోదించింది

మహాసభలో 41 మందితో మాతన తాలూకా సమితిని ఎన్నుకున్నారు 15 మందిని జిల్లా మహాసభ ప్రతినిధులుగా ఎన్నుకున్నారు

తర్వాత మాతనసమితి సమావేశమయి కార్యదర్శిగా శ్రీ పి నర్సయ్యలను, సహాయ కార్యదర్శిగా బి పెంటయ్య మరో 13 మంది కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నది

మహాసభ అనంతరం సాయంత్రం జరిగిన బహిరంగసభలో శ్రీ పి నర్సయ్య ప్రసంగిస్తూ పార్టీ భవిష్యత్తుకార్యక్రమాన్ని వివరించారు జి మల్లేశు బి నారాయణలు ప్రసంగించారు

బహిరంగసభ అనంతరం బుర్రకథ బృందం బుర్రకథ కె మల్లేశు దళంపాటల కార్యక్రమం నిర్వహించారు

ఆలమూరులో నూనె, కందిపప్పు అమ్మకం

ఆలమూరు, అక్టోబర్ 14

తూర్పు గోదావరిజిల్లా ఆలమూరులో 100 కిలోల మంచినూనె కిలో రు 8 చొప్పున 100 కిలోల కందిపప్పు కిలో రూ 3 20 చొప్పున 1600 లీటర్ల కిరోసిన్ లీటర్ రూ 1 05 చొప్పున యివ్వబడ్డ సమాచారం కార్యకర్తలు అమ్మించారు.

కృష్ణాజిల్లాలో కుటుంబ నియంత్రణ అవరేషన్లు

బందరు, అక్టోబరు 13

1974 ఏప్రిల్‌నుండి ఆగస్టు వరకు కృష్ణాజిల్లాలో 4840 కుటుంబ నియంత్రణ అవరేషన్లు చేశారు 66353 నిరోధ్ అమ్మకం చేశారు

ప్రత్తిపాలాల పరిశీలన

పర్చూరు అక్టోబరు 9

ఒంగోలుజిల్లా ప్రత్తి విభాగమునకు చెందిన శ్రీ కె కోటేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయమునకు చెందిన సహాయక నిపుణులు శ్రీ పి నాగేశ్వరరావు యూనియన్ కార్బైడ్ ఇండియా లిమిటెడ్ గుంటూరుకు చెందిన శ్రీ కె సాంబశివరావు తోనూ వత్తికాయ విలేకరులతోనూ అనేక మంది రైతులతోనూ పరిసర ప్రాంతాలలో గల అనేక ప్రత్తి పొలాలను పరిశీలించారు

డిప్యూటీ డైరెక్టరు శ్రీ కోటేశ్వరరావు మాట్లాడుతూ కావలసిన మోతాదులోకన్నా ఎక్కువ మోతాదుల్లో క్రిమి సంహారక మందులువాడకం జరుగుతున్నదని దానివలన ఎరిగోడల్సి వృధా అవుతుందని హెచ్చరించారు యూరియా డొసకని తగ్గ రోజుల్లో వేయడమన్నా 2 శాతం యూరియా ద్రావణాన్ని ఆకులపై జల్లుటవలన ఎంతో లాభం పొందవచ్చునని తెలియచేశారు

సమగ్ర సస్యరక్షణ ఎకరానికి 30 రోజుల లోపలనున్న ప్రత్తి మొక్కలను రసాన్ని పీల్చే పురుగుల బారినుండి రక్షించుటకు పెమిక్ మందుల్లాంటి గుళికలరూపంలో నున్న మందులను వాడి లాభం పొందవలసిందిగా రైతులను కోరారు

ప్రత్తి నిపుణులు శ్రీ నాగేశ్వరరావు ప్రత్తిపంట నాణ్యతాభివృద్ధి కొరకు తాము అన్ని వేళల్లో సాయపడుట కొరకు సిద్ధముగా వుంటామని తెలియచేశారు

యూనియన్ కార్బైడ్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధి శ్రీ సాంబశివరావు తర్వాత మాట్లాడుతూ టిమిక్ లాంటి గుళికల రూపంలో నున్న మందులను వాడేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు

ANDHRAUNIVERSITY
NOTICATION

Re Examination in Part-1 English Second Paper of the Current Metriculation (New Regulations) Examination will be Conducted on Monday, the 21st October, 1974 from 2-00 Pm, to 4-00 Pm The Candidates are directed to take the Examination at their respective centres with the Hall Tickets issued to them already

Ch Sriramamurty,
Controller of Examinations,
University Offices,
WALTAIR,
Dt 10-10-74

ప్రతి 200 టికెట్లకు ఒక బహుమతి*

భాగ్యలక్ష్మి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వలాటరీ

దసరా బంపర్ రు.16,30,000 18,534 బహుమతులలో

అన్ని సీరీసులకు చేర్చి
బంపర్ బహుమతి రు 5,00,000
లేక ట్రాన్సర్/లేక్‌మిషన్/కారు మరియు మిగిలిన డబ్బు
ప్రత్యేక బహుమతి రు 50,000

ప్రతి సీరీసుకు
మొదటి బహుమతి ఒకటి రు 10 000
రెండవ బహుమతులు 30 ఒక్కొక్కటి రు 1000
మూడవ బహుమతులు 180 ఒక్కొక్కటి రు 110
లేక ట్రాన్సర్/వ్యవసాయపు పనిముట్టు
నాల్గవ బహుమతులు 4000 ఒక్కొక్కటి రు 50
ఇనేగాక, కన్సోలేషన్ బహుమతులు నిత్యావసర వస్తువులరూపంలో యివ్వబడును

మొదట డ్రా: 1974 అక్టోబరు 27 వ
టికెట్ ఖరీదు రు 1/-

నేడే టికెట్లు కొనండి బహుమతులు మీవి కావచ్చుకదా!

బహుమతులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గ్యారంటీ చేయబడినవి

* సగటు అవకాశం

ASP APR. 742.

దీపావళి సంరంభంలో
మీ కళ్లకు మిరుమిట్లుగొలిపే ఆకర్షణ
అందమైన వస్త్రాలను
వెంటనే కొనండి
10-10-74 నుంచి 14-11-74 వరకు 10% రిబేటు

దీపావళి రోజు మీ ఇంటిని జీవితాన్ని ఉల్లాసంగా మనోహరంగా వుంచుతుంది నీకోరిక చిలుకచే విరజిమ్మబడే రమణీయ రంగుల రాజ్యానికి రండి
మీ మనస్థితికి బడ్జెట్‌కుతగిన వస్త్రము నీకోరిక చిలుక కలిగివున్నది
పిల్కు లేదా కాటన్ శుద్ధమైన పిల్కులు కాంచీపురం ఆరణి కుంబకోణం క్రిస్ప కాటన్ చీరలు దోతీలు లుంగీలు వర్సింగ్ ఫాబ్రిక్స్ మరియు టవల్స్ ఏవైనా కొనండి
నగదు మరియు క్రెడిట్ సేల్సుపై 10% రిబేటు లభించును అన్ని కో ఆప్‌టెక్స్ ఎంపోరియం లలో లభించును

ELEGANT
కో-ఆప్‌టెక్స్
HANDLOOM FABRICS
Butte fly is Ha dloom
your money's worth

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు, భవనముల శాఖ

చిట్ టెండరు నోటీసు నెం 20/డి-4/74, డి/30-9-74

ఈ క్రింద తెలుపబడిన పనులకు, 1, 2 మరియు 3 తరగతులలో నమోదైన కంట్రాక్టర్ల వద్దనుండి మరియు పేరుపొందిన పరమేలనుండి సీలువేసిన టెండర్లు "అంసమ కంట్రాక్టు వర్తతిపై 11-11-74 మధ్యాహ్నం 3.00 గంటల వరకు పైన తెలుపబడిన కార్యాలయములో తీసుకొనబడి, అదేరోజు మధ్యాహ్నము 3 30 గంటలకు తెరువబడును

పని నెంబరు	పని పేరు	ప్రథమ ధరావతు సొమ్ము తులనా 1½%	ప్రథమ ధరావతు సొమ్ము బ్యాంకు గ్యారంటీ 1%	ధరావతుసొమ్ము ఎవరి ఖాతాకు అమర్చబడెను	నెందరు పెండరు తీసుకున్నారో	పని పూర్తి చేయవలసిన కాలము
		రూ	రూ		రూ	
1	విజయవాడ విశాఖపట్టణం రోడ్డులో 8 మీ 386 30 నుండి 388 90 మరియు 8 మీ 387 30 నుండి 388 10 ప్రత్యేక మరమ్మత్తులు చేయుట అనగా బి టి పేరింగు కోటు మరియు సీలుకోటు చేయుట	1,330/-	1,220/-	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) NH డివిజను విశాఖపట్టణము	51-50	6 నెలలు
2.	విజయవాడ విశాఖపట్టణం రోడ్డులో 8 మీ 300 33 నుండి 378 60 380 7 నుండి 380 9 381 470 నుండి 381 560 మరియు 381 670 నుండి 381 730 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట అనగా బి టి పేరింగు కోటు మరియు సీలుకోటు చేయుట	3,150/-	2,100/-	డిట్టో	51-50	6 నెలలు
3	మెయిన్ వర్కు :- మద్రాసు - కలకత్తా రోడ్డు జాతీయ రహదారి నెం 5 లో మై 504 నుండి 584 వరకు వెడల్పు చేయుట మరియు బలపరచుట సబ్‌వర్కు :- ఈ మైళ్ళలోగల బలహీనమైన మరియు ఇరుకైన కల్వర్టుల పునర్నిర్మాణము	2,250/-	1,500/-	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) బాగావళి బ్రిడ్జి డివిజను శ్రీకాకుళము	51-50	6 నెలలు
4	మెయిన్ వర్కు :- మద్రాసు కలకత్తా రోడ్డు జాతీయ రహదారి నెం 5 లో మై 424/2 నుండి 443/0 వరకు వెడల్పు చేయుట మరియు బలపరచుట సబ్‌వర్కు :- మద్రాసు కలకత్తా రోడ్డులో మై 424/2 నుండి 443/0 వరకు యిరువైపుల వెడల్పుచేసిన షెల్డర్స్‌పై సింగిల్ కోటు సర్ఫేసు డ్రెస్సింగు చేయుట	4 085/-	2 710/-	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) ఎస్ హెచ్ డివిజను తుని	51-50	6 నెలలు

పెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులను సూపరింటెండింగు ఇంజనీరు (ఆర్ & బి) నేషనల్ హైవేస్ సర్కిలు విశాఖపట్టణం 2 వారికి 5-11-74 లోగా వంపవలెను పెండరు షెడ్యూలు ఖరీదు ఎదురుగా తెలుపబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఖాతాకు 882 పి. డబ్ల్యు రెమిటెన్సు 111 అనగా రెమిటెన్సు వద్దనుకు జమకట్టి ఆ చలానా మరియు కంట్రాక్టరుయొక్క రిజిస్ట్రేషన్ బుజువు విధిగా దరఖాస్తులతో జతపరచవలెను

పెండరు షెడ్యూళ్ళు ది 7-11-74 నుండి 11-11-74 వరకు పై కార్యాలయములో పొందవచ్చును పోస్టుద్వారా బంపబడవు ఏ కారణము తెలుపకయే ఏ ఒక పెండరుగాని అన్ని పెండర్లుగాని, నిరాకరించు అధికారము యీ క్రింది సంతకముదారు కలిగి యుండును

పెండరు షెడ్యూళ్ళ ఖరీదు ఎట్టి పరిస్థితులలోను, వాపసు యివ్వబడదు.

(సం) పి ఎతిరాజులు,
సూపరింటెండింగ్ ఇంజనీరు (ఆర్ & బి) నేషనల్ హైవేస్ సర్కిలు
విశాఖపట్టణం-2.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ : పి రామకోటారావు. ముద్రణ : స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 520004 R. No. 1138/57